# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 9 జనవరి 2024 | 16 పేజీలు


## రాజన్న సేవలో ఐపిఎస్ రాహుల్ రెడ్డి, అదనపు కలెక్టర్ గౌతమీ



2లో...

## ప్రభుత్వ కార్యాలయాలే టార్గెట్‌గా

# చోరీలు

**చోరీల వెనుక అంతర్యమేమిటి..?**

**ముఖ్యమైన రికార్డులు మాయమవుతున్నయా..!**

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** గత కొంతకాలంగా కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలే టార్గెట్‌గా చోరీలు జరుగుతున్నాయి. గడిచిన కొన్ని నెలల వ్యవధిలోనే మూడు ప్రభుత్వ కార్యాలయాల్లో వరుసగా చోరీలు జరగడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో ప్రభుత్వ ఆఫీసులనే లక్ష్యం చేసుకుని అగంతకులు చోరీలకు పాల్పడుతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్టోబర్ నెలలో కరీంనగర్ కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అగంతకుడు చొరబడి ఏకంగా కలెక్టర్ ల్యాప్ ట్యాప్, ఇతర విలువైన సామాగ్రి ఎత్తుకెళ్లిన సంగతి తెలిసిందే.

2 లో..



## జనవరి 31లోపు సిఎంఆర్ రైస్

# పూర్తయ్యేలా చూడాలి




2వ పేజీలో...

**రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి**

**వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జనవరి 31 లోపు సిఎంఆర్ రైస్ పూర్తి అయ్యేలా చూడాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయం నుంచి 2022-23 వానాకాలం, యాసంగి సిఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# 80 శాతంకు పెరిగిన ప్రసవాలు

**కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్ట్ అమలు**

**ఆరు మాసాల క్రితం కేవలం 56 శాతమే ప్రసవాలు**

**ప్రసవాల సంఖ్య పెరగడంతో పేదలపై తగ్గిన ఆర్థిక భారం**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఏరియా ఆసుపత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంస్థాగత ప్రసవాల సంఖ్యను 80 శాతంకు పైగా పెంచాలన్న లక్ష్యంతో ఆరు మాసాల క్రితం కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేకంగా చేపట్టిన మిషన్ 80 విజయవంతమైంది.



2లో...

## ప్రతి రోజూ ప్రణాళిక ప్రకారం

# 10వ తరగతి పరీక్షలకు సిద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- రామగుండం మండలంలోని మల్యాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో ప్రతి రోజూ కొంత సమయం ప్రణాళిక ప్రకారం చదువుకొని 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



2లో...

# రాజన్న సేవలో ఐపిఎస్ రాహుల్ రెడ్డి, అదనపు కలెక్టర్ గౌతమీ



మొదటి పేజి తురువాయి..

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ గౌతమీ, ఐపిఎస్ రాహుల్ రెడ్డిలు దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా, ఆలయ పర్యవేక్షకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రభుత్వ కార్యాలయాలే టార్గెట్‌గా చోరీలు





మొదటి పేజి తురువాయి..

ఈ మధ్యకాలంలో కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఉన్న సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో చోరీ జరిగి పలు డాక్యుమెంట్స్ మిస్ అయ్యాయి. అయితే తాజాగా ఆదివారం అర్ధరాత్రి తిమ్మాపూర్ మండలంలోని లోయర్ మానేరు డ్యాంలోని ఇరిగేషన్ డివిజన్ నెంబర్ 5(ఇరిగేషన్ సర్కిల్ నంబర్ 2) ఆఫీసులో కంప్యూటర్లు ఎత్తుకెళ్లడంతో పాటు మరో ఆఫీసులో కూడా చోరీ చేసేందుకు విఫలయత్నం చేసినట్లు సమాచారం. అయితే ఈ వరుస దొంగతనాలు ఎందుకు జరుగుతున్నాయి. వీటి వెనుక ఉన్న ఆంతర్యమేమిటి.. ఎవరైనా వీటి వెనుక ఉండి చేపిస్తున్నారా అనే అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. సర్వ సాధారణంగా దొంగతనాలకు పాల్పడే దొంగలు ప్రజలు నివసించే ఇండ్లు, షాప్‌లు, విలువైన వస్తువులు దొరికే ప్రదేశాల్లో చోరీలకు పాల్పడుతూ ఎత్తుకెలుతుండటం పరిపాటి, కానీ అందుకు భిన్నంగా చోరీలు కేవలం ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతుండటం, వాటి వెనుక ఉన్న రహస్యాలు ఏమిటిది అన్నది ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి.

**ముఖ్యమైన రికార్డులు మాయం చేసే కుట్ర జరుగుతోందా..?**

జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమైన రికార్డులు మాయం చేసేందుకు ఈ వరుస దొంగతనాలు జరుగుతున్నాయా అనే చర్చ, ప్రచారం జిల్లాలో జరుగుతోంది. మరి ప్రభుత్వ కార్యాలయాలే లక్ష్యంగా దొంగతనాలకు పాల్పడుతుండడం కంప్యూటర్లతో పాటు ముఖ్యమైన రికార్డులు, డాక్యుమెంట్‌లు చోరీలకు గురి అవుతుండటం గమనిస్తుంటే ఈ చోరీల వెనుక ఎవరో ఉండి పక్క ప్రణాళికతో వరుస దొంగతనాలు జరిపిస్తున్నట్లు పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దొంగతనాలు జరుగుతున్న విధానాలను జాగ్రత్తగా చూసినట్టయితే కావాలనే రికార్డులు మాయం చేసేందుకు ఎవరైనా కుట్ర చేస్తున్నారా అనే అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి. నిత్యం సీసీ కెమెరాల నిఘాలో ఉండే ప్రభుత్వ కార్యాలయాల్లోకి ధైర్యంగా అగంతకులు చొరబడుతు దొంగతనాలకు పాల్పడుతున్న తీరు విస్మయానికి గురిచేస్తుంది. దొంగతనాలకు పాల్పడే దొంగలు కేవలం విలువైన వస్తువులు, సామాగ్రి కోసమే చోరీలకు పాల్పడుతుండటం పరిపాటి అయితే ప్రభుత్వ కార్యాలయాలే లక్ష్యంగా చేసుకుని ఎందుకు చోరీలకు పాల్పడుతున్నారనే విషయం మాత్రం అంతుచిక్కడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో దొంగలు అమ్ముకోవడానికి కావాల్సిన విలువైన వస్తువులు సామాగ్రి ఉండదు అనే విషయం వారికి కూడా తెలుసు అయినప్పటికీ చోరీలకు పాల్పతుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో వరుసగా మూడు నెలల్లో జరిగిన మూడు చోరీలు ప్రభుత్వ కార్యాలయాల్లో కావడం విశేషం. ఈ ఘటనలపై సంబంధిత అధికారులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పోలీసులు కేసులు నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న వరుస చోరీలకు కారణం ఏమిటి అన్న నిజనిజాలు వెలుగులోకి రావాలంటే అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై వివరణ కోరేందుకు కరీంనగర్ పోలీస్ కమీషనర్, కరీంనగర్ రూరల్ ఎసిపిలను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించలేదు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో 80 శాతంకు పెరిగిన ప్రసవాలు

మొదటి పేజి తురువాయి..

ప్రభుత్వ ఆసుపత్రులలో సంస్థాగత డెలివర్‌లతో పాటు సాదారణ ప్రసవాలను ప్రొత్సహించడం ద్వారా పేదలపై ఆర్థిక బారాన్ని తగ్గించండం, అనారోగ్యం బారిన పడకుండ చూడడం ఈ మిషన్ 80 ముఖ్య ఉద్దేశ్యం. జిల్లాలో గత ఏడాది జూలై 1న ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. లక్ష్య సాదన కోసం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. హైరిస్క్ కేసుల తప్ప మిగతా కేసులను మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పెంచడంతో పాటు వైద్యులను ఆ దిశగా ప్రొత్సహిస్తున్నారు. మరో వైపు ఎఎన్‌ఎం, ఆశాలు గర్భిణిలకు ఎఎన్‌సి చెకప్‌లు చేపించేలా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను ఎఎన్‌ఎంలు, ఆశాల ద్వారా వివరించారు. సాదారణ ప్రసవం వలన కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు తెలియజేస్తూ సుఖ ప్రసవానికి అవసరమైన వ్యాయామాలను సిబ్బంది దగ్గరుండి చేపించారు. ప్రత్యేక డ్రెస్ కోడ్‌తో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి జిల్లా ఆసుపత్రితో పాటు వేములవాడ ఏరియా ఆసుప్రతిలో మాతృ సేవా కార్యక్రమాన్ని గర్భిణీలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ అన్ని సేవలను అందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఎన్ క్వాస్ సర్టిఫికేట్ వచ్చేలా కృషి చేస్తూ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారు. పలితంగా గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరిగింది.

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో 80 శాతం పెరిగిన డెలివరీలు...** జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అమలు చేస్తున్న మిషన్ 80 మంచి పలితాలను ఇచ్చింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గత సంవత్సరం సంస్థాగత ప్రసవాలు సగటు 50 శాతంలోపే ఉండగా ప్రస్తుత సంవత్సరం ఫిబ్రవరి నెలలో 54 శాతం, జూన్ నెలలో 63 శాతం, జూలైలో 71 శాతం, అక్టోబర్, నవంబర్‌లో 77 శాతంకు చేరుకోగా డిసెంబర్ 2023లో 80 శాతంకు చేరకుంది. ప్రభుత్వ ఆసుపత్రులలోనే వంద శాతం సంస్థాగత ప్రసవాలు లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతుంది.



**- కలెక్టర్ ప్రత్యేక చొరవతోనే...**

**- డాక్టర్ సుమాన్ మోహన్‌రావు, జిల్లా వైద్యాదికారి**

జిల్లాలోని జిల్లా, ఏరియా ఆసుపత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంస్థాగత ప్రసవాల సంఖ్యను 80 శాతంకు పైగా పెంచాలన్న లక్ష్యంతో మిషన్ 80ని చేపట్టామని జిల్లా వైద్యాదికారి సుమాన్ మోహన్‌రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ నిరంతరం పర్యవేక్షణ, ఓ వైపు క్షేత్రస్థాయి సిబ్బందితో గర్భిణీలను వారి కుటుంబ సభ్యులను ఆ దిశగా చైతన్యం చేయడం, మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు పెంపుదలతో లక్ష్యానికి చేరువయ్యారు. గత నెల 80 శాతం ప్రసవాల లక్ష్యంను చేరుకున్నామని తెలిపారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంస్థాగత డెలివరీలతో పాటు సాదారణ ప్రసవాలను ప్రొత్సహించడం ద్వారా పేదలపై ఆర్థిక బారాన్ని తగ్గించడం, అనారోగ్య బారిన పడకుండ చూడగలిగామని తెలిపారు.

# జనవరి 31లో సిఎంఆర్ రైస్ పూర్తయ్యేలా చూడాలి







మొదటి పేజి తురువాయి..

2022-23 వానాకాలం, యాసంగి పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ, రేషన్ బియ్యం రీసైక్లింగ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ ధాన్యం కొనుగోలు గురించి తీసుకోవాల్సిన చర్యలపై రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు పలు సూచనలు జారీచేశారు. నిర్దేశిత గడుపు జనవరి 31లోగా సిఎంఆర్ రైస్ సరఫరా పూర్తయ్యేలా చూడాలని, రేషన్ రీసైక్లింగ్ కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ ఉన్న వానాకాలం ధాన్యం కొనుగోలును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజాపాలన ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, అదనపు కలెక్టర్లు బిఎస్ లత, దివాకర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ హతిరాం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రోజూ ప్రణాళిక ప్రకారం 10వ తరగతి పరీక్షలకు సిద్ధం కావాలి

మొదటి పేజి తురువాయి..

సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం మండలంలోని మల్యాలపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. జడ్పిహెచ్‌ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. విద్యార్థులకు సులువైన సబ్జెక్ట్‌లు, కష్టమైన సబ్జెక్ట్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ప్రతి రోజూ హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా ఉండాలని, టెన్షన్ పడాల్సిన అవసరం లేదని, ప్రతి రోజూ పాఠశాల యంత్రాంగం ఉదయం చేసే వేకప్ కాల్‌తో లేచి కొంత సమయం చదువుకోవాలని, అనంతరం వ్యాయామం, యోగా చేసి పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు అయితే వారి ఇంటి వద్దకు వెళ్లి కారణాలు తెలుసుకుంటున్నామని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ ఎంలను పరిశీలించి, కలెక్టర్ తయారు చేసిన ఉపాధ్యాయులను అభి నందించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల ప్రధా నోపాధ్యాయులు కనకయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇరిగేషన్ కార్యాలయంలో దొంగల బీభత్సం...

## 5 కంప్యూటర్లు,వైఫై కనెక్టింగ్ డాటా చోరీ.. పని చేయని సీసీ కెమెరాలు





**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలం ఎల్,యం డీ కాలనీలో గల ఎస్సారెస్పీ నీటీ పారుదల శాఖ డివిజన్ 5 కార్యాలయంలో ఆదివారం దొంగలు పడి బీభత్సం సృష్టించారు.ఆదివారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయం తాళాలు పగుల గొట్టి లోనికి ప్రవేశించి 5 కంప్యూటర్లు, వైఫై డాటా కనెక్టింగ్ తో పాటుగా ఇతర సామాగ్రి చోరికి గురైనట్లుగా వీటి విలువ సుమారు 2.50 లక్షలు ఉంటుందని ఎల్ యం డిఎస్పై చేరాలు తెలిపారు. ఈ విషయం కార్యాలయ సూపర్‌డెంట్ అంజిరెడ్డి ఎల్ యం డి పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్పై చేరాలు సంఘటన స్దలానికి చేరుకొని సిబ్బందితో కలిసి కార్యాలయంలో దొంగిలించిన కంప్యూటర్లు వివిద సామాగ్రితో పాటుగా ఇంకా ఏమి దొంగతననానికి గురైయ్యాని పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులను సీసీకెమెరాలు పని చేస్తున్నాయా అని ఆరాతీయగా కొంత కాలంగా పనిచేడంలేదన్నారు. దొంగతనానికి గురైన కంప్యూటర్లలో ప్రాజెక్టుకు సంబందించిన డాటాతో పాటుగా క్యాంప్ క్వాటర్లు అటెండర్లు వివిద డెవలప్మెంట్‌కు సంబందించిన డాటా కంప్యూటర్లలు భద్రపరుస్తామని ఆ కంప్యూటర్లు మాత్రమే చోరికి గురుయ్యాని,అలాగే బీరువా పగుల గొట్టి వివిద ఫైళ్ళు కూడా చోరికి గురైయ్యాని వెల్లడించారు. వెంటనే.క్లూస్ టీంకు సమాచారం అందించటంతో సోమవారం వేలిముద్రలు సేకరించినట్లు తెలిపారు అధికారుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పై తెలిపారు.సంఘటనా స్దలాన్ని కరీంనగర్ రూరల్ ఏసీపీ కర్ణాకర్ రావు,సీ.ఐ క్రై స్వామీ పరిశీలించారు.




# చేపల వేటకు వెళ్ళి చెక్ డ్యాంలో పడి వ్యక్తి మృతి

**కమలాపూర్, ప్రభాత వార్త:**



చేపలు పట్టుటకు వెళ్ళిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెక్ డ్యాం లో పడి మృతి చెందిన సంఘటన కమలాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన బండి సాగర్ (31) అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం శనిగరం వాగు, చెక్ డ్యామ్ లో చేపలు పట్టుటకు వెళ్ళాడు. చేపలు పట్టుతుండగా ప్రమాదశాత్తు చెక్ డ్యాంలో పడి ఊపిరి ఆడక అక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై తన తండ్రి బండి సాంబయ్య, తన కుమారుడు సాగర్ చేపలు పట్టుటకు వెళ్ళి ప్రమాదశాత్తు చెక్ డ్యాం లో పడి మృతి చెందినట్లు తెలుపుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ కుమార్ స్వామి తెలిపారు.

# పిఆర్‌టియు టిఎస్ కమలాపూర్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ..

**కమలాపూర్, ప్రభాత వార్త:**
పిఆర్‌టియు టిఎస్ కమలాపూర్ మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, శీలం ప్రకాష్ బాబుల ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు, మండల విద్యాధికారి ఈ. రామకిషన్ రాజు సమక్షంలో మండల వనరుల కేంద్రం కమలాపూర్ వేదికగా సోమవారం రాష్ట్ర శాఖ 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా విచ్చేసిన మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజు మాట్లాడుతూ.... 2024 క్యాలెండర్ సంవత్సరం నందు అన్ని రకాల సెలవులు, పనిదినాల వివరాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉంటాయని కొనియాడారు. అలాగే మండల అధ్యక్షులు మాట్లాడుతూ... ఈ నూతన ఆంగ్ల సంవత్సరం నందు అందరి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు కొత్త ప్రభుత్వంలో పరిష్కరించి బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టి ఆనందకర సంవత్సరంగా సాగాలని అభిలాషించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి



శీలం ప్రకాష్ బాబు, పిజిహెచ్ఎం జి. నిర్మల, రాష్ట్ర బాధ్యులు ఏ. తిరుపతి రెడ్డి, ఏ. సదాశివ రెడ్డి, కె. దయాకర్ రెడ్డి, జిల్లా బాధ్యులు ఆర్. విజయ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అన్నమ్మ, స్వరూపారాణి, ఉమాదేవి, నాగమణి, కల్పన, నరసింహ స్వామి, సురేష్, శ్రీనివాస్, మండల వనరుల కేంద్ర సిబ్బంది సుభాష్, శ్రీనివాస్, స్రవంతి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# జమ్మికుంట పట్టణంలో అయోధ్య రాములోరి అక్షింతలు వితరణ..



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్‌లో హనుమాన్ టెంపుల్ లో సోమవారం ప్రత్యేక పూజలు చేసి అయోధ్యలోని రాములవారి అక్షింతల వితరణ చేశారు. జమ్మికుంట పట్టణంలోని 8,22వ వార్డులలో ఇంటింటికి రామ జన్మభూమి అక్షింతలు పంపిణీ చేయడం జరిగింది. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను రాములోరి కరపత్రాలను ప్రత్యేక పూజలు నిర్వహించి రాముని ఫోటోని ప్రతి ఇంట్లోకి తీసుకెళ్ళడం జరిగింది. అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ ఈనెల 1 నుండి 15 వరకు అక్షింతలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 22న అయోధ్యలో శ్రీ బాల రాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సమయంలో ప్రతి ఇంట్లో దీపావళి పండుగలా జరుపుకుని సాయంత్రం సూర్యుడు అస్తమించిన తర్వాత ఇంటి ముందు ఐదు దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాల రాజిరెడ్డి, మోతే స్వామి, కనమల లక్ష్మి, కొండ్ల సులోచన, మైస భాగ్య, మోతే అర్జున్, తాళ్లపల్లి తిరుపతి, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించండి

## సంక్రాంతిని సంతోషంగా జరుపుకోనివ్వండి .. కలెక్టరేట్ ధర్నాలో సుతారి రాములు



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరు నెలల మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ సర్కార్ బిల్లులు చెల్లించి సంక్రాంతిని సంతోషంగా జరుపుకోనివ్వాలని ఎఐటియుసి జగిత్యాల జిల్లా అధ్యక్షులు సుతారి రాములు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రభుత్వ పాఠశాలల్లో వంట ఎజెన్సీ కార్మికుల 6 నెలల పెండింగ్ వేతనాలకై ధర్నా చేపట్టి కలెక్టరేట్ ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్న ఆరు నెలల పెండింగ్ వేతన బిల్లులు ఇంత వరకు అందలేదని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కూడా సమస్య పరిష్కరించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న తరుణంలో మెస్ చార్జీలు ఒక విద్యార్థికి 25 రూపాయలు పెంచాలని అన్నారు.ప్రభుత్వం కోడిగుడ్డు ఐదు రూపాయలు ఇస్తే మార్కెట్లో ఏడు రూపాయలు పెట్టి కొనవలసి వస్తుందని ఈ గుడ్లను వారంలో మూడు సార్లు పెట్టాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారు.కాబట్టి ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరా చేయాలని లేనియెడల గుడ్డు వండడం నిలిపి వేస్తామన్నారు. కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు పదివేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చిందని వెంటనే దానిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి,వంట కార్మిక సంఘ నేతలు మునుగోరి హనుమంతు, వెన్న మహేష్,చుక్క లక్ష్మిరాజం,సంగారం భూమయ్య, చొప్పరి గంగాధర్,కొంక భాగ్య,కూన సరస్వతి, చెన్నవేణి దశరథం,బెక్కం లత,అగ్గిమల్ల రాధ, రజియా,లక్ష్మి,గంగు,భూమేశ్వర్ పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌ను సందర్శించిన ప్యానల్ టీం

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్,జూనియర్ కళాశాలను సోమవారం మోడల్ స్కూల్ ప్యానల్ టీం సందర్శించారు.ప్రభుత్వపరమైన అకాడమిక్ అంశాలు అమలవుతున్న తీరును పరిశీలించారు.పలు సూచనలు చేశారు.ఉపాధ్యాయుల బోధన కార్యాలయపరమైన నిర్వహణ,సిసిఇ,వంటి పలు అంశాల నిర్వహణ అమలు తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన టీం సభ్యులను మోడల్ స్కూల్ విద్యార్థులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతించారు.కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బి.లావణ్య టీం సభ్యులు ప్రిన్సిపల్స్ డి.సరితాదేవి,నాగ సుధారాణి,ఎస్ రవి, ఇ.రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మార్కండేయ దేవాలయం నుండి శ్రీరాముని అక్షింతలు ఇంటింటికి పంపిణీ

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**
సర్వ దేవతా మూర్తులకు నిలయమైన శ్రీభక్త మార్కండేయ దేవాలయం నుండి అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలు ప్రతి సోమవారం జరిగే సత్సంగం అనంతరం సోమవారం ఇంటింటీ పంపిణీ చేశారు.ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,మాజీ బల్దియా చైర్‌పర్సన్ బోగ శ్రావణి,ప్రవీణ్,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,సత్సంగ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# రేచపల్లిలో ప్రజాపాలన డేటా ఎంట్రీని పరిశీలించిన ఎంపిడివో

**సారంగాపూర్,ప్రభాతవార్త :**
మండలంలోని రేచపల్లి గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం ధరఖాస్తులను డేటా ఎంట్రీ మీసేవా కేంద్రంలో చేస్తున్నారు.సోమవారం మీసేవా కేంద్రాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయనతో పాటు,గ్రామ కార్యదర్శి సర్వ శ్రేష్ట తదితరులు పాల్గొన్నారు.



# గడప గడపకు అయోధ్య శ్రీరాములావారి అక్షింతలు



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని 13, 29వ వార్డులో గడప గడపకు అయోధ్య శ్రీరాములవారి అక్షింతలు పంపిణీ కార్యక్రమం స్థానిక సంకల్ప విఘ్నేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతుందని, ఆ రోజు ప్రజలు తమ ఇండ్లలో 5దీపాలు వెలిగించి, ఇండ్లపై కాషాయ జెండా ఎగురవేసి ఇంటిల్లిపాది తమ తలమీద అక్షింతలు చల్లుకోవాలనా న్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్, వార్డు ఇంచార్జీ సుదవేణి కీర్తన, బీజేపీ పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్ మాడవేని నరేష్, నాయకులు మద్దుల గంగాధర్, శ్రీనివాస్‌రావు, నవీన్, లక్ష్మీనారాయణ, గోపిగౌడ్, జ్ఞానేఏశ్వర్, రవి, సత్యం, రాజేష్, రాజేశం, మురళి, కీర్తి, నారాయణరెడ్డి, ఆంజనేయులు, గోపాల్, నరేష్, మహేందర్, సాగర్, శేఖర్, సంతోష్, శ్రీకాంత్, హరీష్, దినేష్, మనోజ్, మనీ, నూతన్, శ్రీనివాస్, చందు, తోట రాజేశం, దివాకర్, విజయ్, రాము, మహాదేవ్, రాజేందర్, గౌతమ్, ఉదయ్, అర్జున్, మితిలేష్, నవీన్, రాము, అశి ్వని, స్రవంతి, మధు తదితరులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

మేడిపల్లి : మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ క్యాతం వరలక్ష్మీ ఆధ్వర్యంలో శ్రీరాముల వారి అక్షింతల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధు, మండల కన్వీనర్, కాశ శంకరచారి, ప్రనీత్, గణేష్, సురేష్, ప్రతాప్, నాగరాజు, రాజేష్, శ్యామ్, హరికృష్ణ, నవీన్, నితిన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# అయోధ్య శ్రీరాముల వారి అక్షింతల పంపిణి



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్నమెట్‌పల్లి,వెంకటాపూర్,గుమ్లాపూర్ గ్రామాల్లో అయోధ్య శ్రీరాముల వారి అక్షింతలను గడప గడపకు పంపిణి చేశారు. ఈ మేరకు భక్తులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ అక్షింతలను స్వీకరించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణప్రాతిష్ఠ జరుగుతుందని అక్షింతలకు పూజ చేసి ప్రాతిష్ఠ రోజన తలమీద చల్లుకోని భగవంతుని ఆశీర్వాదం పోందాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పంచిరి విజయ్ కుమార్,మాజీ వైస్ ఎంపీపీ మర్రిపెల్లి అనందం, అశోక్, తిరుపతి, చక్రపాణి, రాజన్న, లచ్చున్న, వెంకటాపూర్ సర్పంచ్ తోట శారదలింగారెడ్డి, సంకు నరేంధర్, వితల రవింధర్‌రెడ్డి, ద్యావనపల్లి విష్ణు, వెంకటేశం, మహేష్, గుమ్లాపూర్ వెంకటేశ్వరస్వామి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# టాయిలెట్స్‌ల పరిశుభ్రత



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద లయన్స్ క్లబ్ మూత్రశాలను మున్సిపల్ ఆధ్వర్యంలో టాయిలెట్స్‌లను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మూత్రశాలలో కొంతమంది మలవిసర్జన చేయడంతో అపరిశు భ్రంగా మారుతుందన్నారు. ఇలాంటి వారిపై తెలంగాణ పురపాలక చట్టం 2019ప్రకారం చట్టపరమైన చర్యలతో పాటూ జరిమానా విధించబడుతుందన్నారు.

# కోరుట్ల నియోజకాభివృద్ధి జువ్వాడితోనే సాధ్యం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుతోనే సాధ్యమని కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో 6 గ్యారంటీ పథకాలను ప్రవేశపెడతామని ప్రజలకు హామీ ఇవ్వడంతోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే దిశగా ఓట్లు వేశారాని ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని గెలిపించారాని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి జువ్వాడితోనే సాధ్యమని భావించి తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు కేసుల సురేంధర్, మార్గం గంగాధర్, మర్రి సహదేవ్, పిప్పెర రాజేష్, చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, జక్కని కుందన్, రాజగోపాల్, ఆరిసె రాజమురళి, రాంప్రసాద్, జెట్టి లక్ష్మణ్, కొమ్ముల సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ హైస్కూల్‌లో ఎస్‌ఎస్ కాలిగ్రఫీ కాంపిటేషన్



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని కేరళ హైస్కూల్‌లో ఎన్.సాయికృష్ణ విద్యార్థులకు ఎస్ఎస్ కాలిగ్రఫీ కాంపిటేషన్ నిర్వహించారు. గత 5రోజులుగా నిర్వహిస్తున ్న కాలిగ్రఫీ ముగింపులో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమ ంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ.బారీ, ప్రిన్సిపాల్ సెలినీ బారీ, స్కూల్ చైర్మెన్ ఎంఏ.హది, రమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ప్రభాతవార్త:**



మానకొండూర్ మండలంలోని కొండపల్కల గ్రామంలో మంగళవారం జరగనున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మంగళవారం మానకొండూరు మండలం కొండపల్కల గ్రామంలో నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం సాయంత్రం 3 గంటలకు కొండపల్కల గ్రామంలో నిర్వహించనున్న వికసిత్ భారత్ సంకల్స్ యాత్ర కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, గృహ మంత్రిత్వ శాఖ కార్యాలయ డైరెక్టర్ వికసిత్, భారత్ కార్యక్రమ అధికారి దీక్షిత్, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే శివరాజ్ సింగ్ చౌహాన్‌లు పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమం కొరకు ముందుగానే ఏర్పాట్లను సమీక్షించుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తూ కార్యక్రమం కొనసాగాలని సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే ్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా టెంటు, మంచినీరు వంటి ఏర్పాట్లను సమకూర్చుకోవాలని, పకడ్బందీ ఏర్పాట్లు జరగాలని, ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ఏర్పాట్లు చేసుకొని సిద్ధం ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాన్ని జరిపించి విజయవంతం చేసేలా అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, జిల్లా వైద్యాధికారి లలితదేవి, ఎల్డిఎం ఆంజనేయులు, జడ్పి సిఈఓ పవన్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నరేందర్, టిడిడబ్ల్యూఓ జనార్ధన్, సిడిపిఓ సబిత, మన కొండూరు ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వికలాంగుల సదరం శిబిరంలో ఎక్కువ మందిని పరిక్షించాలి : జువ్వాడి



కోరుట్ల, ప్రభాతవార్త : జిల్లా సదరం శిబిరంలో రోజులో కేవలం 20మంది వికలాంగులకే పరీక్షలు నిర్వహించడం వల్ల వికలాంగులకు చాలా ఇబ్బంది అవుతుందని, ఈ శిబిరాల్లో ఎక్కువ మందిని పరిక్షించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషాను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కలిసి వినతి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 20మంది వికలాంగుల పేర్లు మాత్రమే నమోదు చేస్తునా ్నరని, రోజుకు కనీసం 150మంది వికలాంగులకు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్‌కు వినతి చేశామన్నారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

# పర్ణశాల చరిత్ర తెలిసేలా ప్రచారం చేయండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఎంతో ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పర్ణశాల పుణ్యక్షేత్ర విశిష్టతను భక్తులకు ప్రజలకు తెలిసేలా వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహించి పర్ణశాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ సిబ్బందికి సూచించారు. దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సోమవారం ఆయన సందర్శించి శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి పలువురు సిబ్బందితో మాట్లాడుతూ .. ఎంతో ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పర్ణశాల గురించి భక్తులకు తెలియజేసేలా కొత్తగూడెం బస్టాండ్, రైల్వేస్టేషన్, భద్రాచలం బస్టాండ్, భద్రాచలం నుండి పర్ణశాల వరకు ఆర్ అండ్ బీ రోడ్డులో పలు చోట్ల పర్ణశాల చరిత్రను తెలిపేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, భక్తులకు పర్ణశాల మార్గం అవగాహన కలిగేలా ఆ ఫ్లెక్సీల్లో సూచించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మల్లికార్జున్‌రెడ్డి, ఏఈవోలు భవాని రామకృష్ణ, శ్రావణ్‌కుమార్, ఈఈ రవీంద్రరాజు, ఈవో సీసీ వెంకటేశ్వర్లు, పర్ణశాల దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

**భద్రాచలం ప్రభాతవార్త:**

ఐటీడీఏ ద్వారా ప్రశేవపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో మారుమూల ప్రాంతాల నుంచి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంట నే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధకారులకు పంపుతూ అర్హు లైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి ప్రతి యూనిట్ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్‌లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజ న కుటుంబాలకు విడతల వారీగా సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ఓ సురేష్ బాబు, డిటిఆర్‌వో ఎఫ్ఆర్ శ్రీనివాస్, డిఈ హరీష్, మేనేజర్ ఆదినారాయణ, నాగ భూషణ ం, కృష్ణార్జునరావ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బుగ్గారం సర్పంచ్,పాలకవర్గాన్ని సస్పెండ్ చేయండి

## నిధుల దుర్వినియోగానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోండి

నిర్లక్ష్యంగా వ్యవహరించి,విధులను,అధికారులను

దుర్వినియోగం చేసిన ఉన్నతాధికారుల భరతం పట్టండి

జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు




**బుగ్గారం,ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా బుగ్గారం జిపిలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గాన్ని తక్షణమే సస్పెండ్ చేయాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి,విడిసి కోర్ కమిటీ కో చైర్మన్ పెద్దనవేని రాగన్నలు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేశారు.గ్రామ పంచాయతీలో భారీగా నిధులు దుర్వినియోగం జరిగాయన్నారు. పలు సార్లు విచారణ జరిపిన అధికారులు 11 చలాన్‌ల ద్వారా రూ.4,58,924 రికవరీ కూడా చేశారని వారు పిర్యాదులో సూచించారు.నిధులు దుర్వినియోగానికి సహకరించి తప్పుడు,నిధుల దుర్వినియోగానికి సహకరించి,తప్పుడు,దొంగ తీర్మానాలు చేసిన వార్డు సభ్యులను,పంచాయతీ కార్యదర్శిని,బాధ్యులైన సంబంధిత అధికారులను కూడా వెంటనే సస్పెండ్ చేసి ఇలాంటి ఘటనలు మరెక్కడా జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆధారాలు లభించినా వృత్తి ధర్మాన్ని మరచి, అత్యంత విలువైన విధులను,వారి అధికారులను కూడా దుర్వినియోగం చేసి తప్పుడు నివేదికలు అందజేసిన అధికారులపై, ఉన్నతాధికారులపై, ఇతర బాధ్యులపై చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి, పెద్దనవేని రాగన్నలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడే ఇలా నిర్లక్ష్యం చేస్తున్నట్లు మాకు అనుమానంగా ఉందని వారు ఆరోపించారు.దుర్వినియోగం అయిన మొత్తం సొమ్ము తగు వడ్డీతో సహా రికవరీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# పెన్షనర్స్ నిమ్స్ హైదరాబాద్‌లో అవుట్ పేషెంట్, పరీక్షలు కూడా ఉచితం

## ఆల్ సీనియర్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
ఉద్యోగులకు,పెన్షనర్లకు హైదరాబాబద్‌లోని నిమ్స్‌లో అవుట్ పేషెంట్ చికిత్సలు,పరీక్షలు ఉచితంగా చేయించుకునే సౌకర్యం ఉందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ సమాచారం కోసం తెలిపారు.నిమ్స్‌లో మూడు బ్లాక్స్ ఉన్నాయి.1 మెన్‌బ్లాక్ (ఓపిడి బ్లాక్),2. మిలీనియం బ్లాక్,3. స్పెషాలిటీ బ్లాక్.మీ సమస్యలను బట్టి వెళ్లాలనుకున్న బ్లాక్‌నకు ఈహెచ్‌ఎస్ కార్డును ఏ4 సైజ్ జిరాక్స్ తీసుకువెళ్లి ఈహెచ్‌ఎస్ కౌంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని వారిచ్చిన ఓపికార్డుతో డాక్టర్లను కలవాలి.ఆ డాక్టర్స్ రాసిచ్చిన ఇన్వెస్టిగేషన్ టెస్ట్‌లను మళ్లీ అదే బిల్డింగ్లో ఈహెచ్‌ఎస్ కౌంటర్‌కు వచ్చి ఈహెచ్‌ఎస్ బిల్లింగ్ చేయించి ఆయా పరీక్షలను ఉచితంగా చేయించుకునే వీలుంది.రిజిస్ట్రేషన్ ద్వారా ఒక పేషంట్‌కు ఇవ్వబడే సిఆర్ నెంబర్ భవిష్యత్ లోనూ ఆ నెంబర్ ద్వారానే ఓపి కార్డు రెన్యూవల్ జరుగుతుంది.మెడిసిన్స్ ఉచితంగా కావాలనుకుంటే ఖైరతాబాద్ వెల్‌నెస్ సెంటర్‌కు వెళ్లి తీసుకోవాలని ఉద్యోగుల,పెన్షనర్ల సమాచారం కోసం హరి అశోక్‌కుమార్ తెలిపారు.

# డబ్బులు లేక ఆగిపోనున్న వైద్యం

అనారోగ్యంతో భర్త మంచంలో

భర్త ఆపరేషన్లకే లక్షల రూపాయలు అప్పు

పక్షవాతంతో నేడు భార్య ఆసుపత్రిలో

బిక్కు బిక్కుమంటూ మూగ కొడుకు ఆవేదన

అప్పులు తేలేక,తల్లిదండ్రులను ఇద్దరినీ అర్చుకోలేని

కడుధీన స్థితిలో ఇద్దరు ఆడ బిడ్డలు

ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని

ఆపద్బాందవుల కోసం

ముగ్గురు పిల్లల ఎదురు చూపు



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన నిరుపేద మహిళ కప్పల నీలక్క పక్షవాతంతో గత వారం రోజులుగా కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వైద్యానికి డబ్బులు లేక వైద్యం నిలిచిపోయే పరిస్థితి నెలకొంది.ఇటీవలె కాలంలోనే ఆమె భర్త కప్పల రాజన్నకు జరిగిన పలు ఆపరేషన్‌లతో లక్షలాది రూపాయలు అప్పుల పాలయ్యారు. ఇప్పటికీ ఆయన కోలుకోక ఇంట్లో మంచంపైననే తీవ్ర అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నాడు. మూగ వాడైన కొడుకు దివ్యాంగులుగా బిక్కు బిక్కుమంటూ ఎటుతోచని కడుదీనస్థితిలో ఉన్నాడు. ఇద్దరు ఆడబిడ్డలు ఇంకా అప్పులు తెచ్చిధైర్యం చేయించలేని కడు దీన స్థితికి దిగజారిపోయారు. అర్థాంతరంగా వైద్యం ఆగిపోయి ప్రాణాపాయం జరిగే ప్రమాదపు అంచున ఉన్న తల్లితో బిడ్డలు కూడా పేషంట్లుగా మారే పరిస్థితిలోకి వెళ్లారు.దాతలు ఆపద్బాంధవులు ఆర్థిక సాయం చేసి ఆదుకొని మా తల్లి ప్రాణాలను కాపాడాలని ముగ్గురు పిల్లలు దాతల కోసం ఆర్తిస్తున్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, సంఘ సేవకులు,దాతలు సహృదయంతో స్పందించి ఆదుకోవాలని వారు చేతులు జోడించి నమస్కరిస్తూ వేడుకొంటున్నారు. ఫోన్ పే నెంబర్ 8008681560 లకు పంపి ఆర్థికసాయం అందించగలరు.

# అంబరాన్నంటిన జగిత్యాల కృష్ణానగర్ శివవీధి ఆల్ఫోర్స్

## స్కూల్ సంక్రాంతి సంబరాలు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**
సంక్రాంతి పండుగ చాలా విశిష్టమైనదని ప్రత్యేకంగా రైతులు శ్రేయస్సు ను సూచిస్తుందని,సకల సంప్రదాయాలకు నిలయంగా ఉంటుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేంధర్‌రెడ్డి స్థానిక శివవీధి,కృష్ణనగర్‌లోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో అట్టహాసంగా పల్లె వాతావరణం ఉట్టిపడేలా ఏర్పాటు చేసినటువంటి ఆల్ఫోర్స్ ముందస్తు సంక్రాంతి సంబరాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.అంతకుముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ మహావిష్ణువు,గౌరీ మాత విగ్రహాలకు పూలమాలవేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ద్వారా సాంప్రదాయాల పరిరక్షణ సందేశాన్ని అందించవచ్చని పండుగలు విశిష్టితను వ్యాపింపజేసిన వారు అవుతామని తెలిపారు.సంక్రాంతి పల్లెల్లో చాలా గొప్పగా బేధభావాలు పక్కనబెట్టి ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ వాయనాలు ఇచ్చుకుంటూ మధురానుభూతిని ఆస్వాదిస్తానని చెప్పారు.విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక,వివిధ పండుగలను తెలుపబడే కార్యక్రమాలను విశేషంగా చేపడుతూ అవగాహన కల్పిస్తున్నారని పాఠశాలలో విద్యార్థులకు ప్రతి పర్వదినాన్ని పురస్కరించుకోని విశేషంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టుతున్నామని చెప్పారు.అందులో భాగంగానే నేడు రెండు పాఠశాలలో వివిధ సంక్రాంతి పాటల నడుమ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సంక్రాంతి తెచ్చింది సంబరం ఊరంతా కదిలించే మన పండుగ సంక్రాంతి వచ్చిందే తుమ్మెద మొదలవుతుంది.చాలా ఆకర్షితులను ప్రత్యేకంగా విద్యార్థులు చేపట్టి సంక్రాంతి సంతోషాన్ని తెచ్చింది అనే నాటిక ఆలోచింపజేసింది.ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు వివిధ రంగురంగుల సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణం రెట్టింపు చేశారు.పల్లె వాతావరణం కన్నులకు కట్టే విధంగా ఏర్పాటు చేసినటువంటి పొలం పిండి వంటలు తయారీ నాటు వేయడం గంగిరెద్దుల ఆటలు బసవన్న చేష్టలు అబ్బురపరిచాయ్.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



పంజాల శ్రీనివాస్‌గౌడ్‌ను



## పరామర్శించిన గౌడసంఘం నాయకులు

**మానకొండూర్, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని గంగిపల్లి గ్రామానికి చెందిన మానకొండూర్ సహకారం సంఘం వైస్ చైర్మన్ పంచాల శ్రీనివాస్‌గౌడ్ తల్లి శాంతమ్మ ఇటీవల మృతిచెందగా, సోమవారం జిల్లా గౌడ్‌సంఘం నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపఠానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణగౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్గొండ తిరుపతిగౌడ్, తిమ్మాపూర్ మండల తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రావుల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ నాయకుడడు ఎస్‌ఎల్ గౌడ్, గౌడ సంఘం నాయకుడు రావుల మల్లేశంగౌడ్, బుడిగె అంజయ్యగౌడ్, కొయ్యడ రవీంద్రగౌడ్, బుడిగ శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా ఆరెపల్లి క్రాంతి



**మానకొండూర్, ప్రభాతవార్త :**
మానకొండూర్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా పచ్చునూర్ గ్రామానికి చెందిన ఆరెపల్లి క్రాంతి నియామకమైనట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌మాదిగ సోమవారం తెలిపారు. నానియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా, మండల నాయకులకు క్రాంతి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని క్రాంతి తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**ధర్మపురి,ప్రభాతవార్త :**
స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని కాంగ్రెస్‌పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మిలు ప్రారంభించారు.వివిధ గ్రామలకు చెందిన సుమారు 300 మంది రోగులకు వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించగా,వీరిలో 80 మందికి మోతె బింధు సమస్య ఉన్నట్లు నిర్ధారించారు.వీరిలో 32 మందికి శస్త్ర చికిత్స కోసం,ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి కరీంనగర్ ఆసుపత్రికి పంపించారు.వీరికి ఈనెల 9న శస్త్ర చికిత్స నిర్వహించి,తిరిగి ఈనెల 10న తీసుకువచ్చేలా ఏర్పాట్లు చేశామని,అదే రోజు మరో 30 మందిని శస్త్ర చికిత్స కోసం పంపిస్తామని తెలిపారు.రేకుర్తి ఆసుపత్రి వైద్యులు ప్రభాకర్,వైద్య సేవలు అందించగా,స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయిని సత్యనారాయణ,లయన్స్ క్లబ్ బాధ్యులు తిరుపతి,సిరుప రాజన్న,జక్కు రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి పునాది విద్యార్థి దశ

### ఎస్ఐ శ్రీధర్, అధ్యక్షుడు నరేష్

ఓదెల, ప్రభాత వార్త:

విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణానికి పునాది విద్యార్థి దశ అని ఎస్ఐ ఎన్. శ్రీధర్, భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ అన్నారు. ఓదెల మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు స్పెషల్ ఆఫీసర్ జ్యోతి అధ్యక్షతన మానవ విలువలు - మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్, భారత నాసిక సమాజ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ..... శాస్త్ర విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇప్పటికి గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మూఢనమ్మకాలు నమ్మడం దురదృష్టకరమని, విద్యార్థి దశలోనే మూఢనమ్మకాల వీడుతూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని, దొంత స్వాములు, భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా దోపిడి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దయ్యాలు, భూతాలు, మంత్రాలు బూటకమని, సైన్స్ ను సైనికుడిలా విద్యార్థులు ముందుకు నడవాలని, విద్యార్థి దశలోనే సేవా దృకృథం పెంపొందించుకోని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. సైన్స్, మ్యాజిక్ షో నిర్వహించిన నరేష్ ఇనుప కత్తిని కడుపులో గుచ్చుకోవడం, విద్యార్థి చేతి పై కిరోసిన్ తో కాల్చడం, నోట్లో మంటలు లేపడం, గాలిలో విభూది సృష్టించడం, పేపర్లు కాల్చి చాక్లెట్లు చేయడం, విద్యార్థి వాచిని మాయం చేసి రంగు తీసి ఇవ్వడం లాంటి అనేక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పోత్కపల్లిలో గడపగడపకు పూజిత అక్షింతలు

ఓదెల, ప్రభాత వార్త:

అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన పూజిత అక్షింతలను సోమవారం పోత్కపల్లి గ్రామంలోని ప్రతి గడపకు స్వామివారి పూజిత అక్షింతలను అందజేసి అదే విధంగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో పూజిత అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి పృధ్వీరాజ్, సిరిసేటి రాహుల్, శంకర్, ఆళ్ళ తిరుపతి రెడ్డి, నిఖిల్, ఉభయ్ రెడ్డి, రామకృష్ణ, శనిగరపు రవీందర్, భూషవేణి సత్యం, రాజు, సిరిసేటి రమేష్ పాల్గొన్నారు.



## పద్యకవి వెంకట్‌కు 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభల సాహిత్య పురస్కారాలు




మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము, జూనియర్ కళాశాల సంస్కృతోపన్యాసకులు, ప్రముఖ పద్యకవి, కవియాత్ర వాఖ్యాత, ప్రధాన కార్యదర్శి, మల్లినాథసూరి పీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు, సంస్కృతభాషా ప్రధాన సమితి, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వ్యవస్థాపక అధ్యక్షుడు బి.వెంకట్ 2 అంతర్జాతీయ మహాసభలు-2024 సాహిత్య పురస్కారాలను, పథకాలను, ప్రశంసాపత్రాలను ముఖ్య సమన్వయకర్తలు కేశిరాజు, రాంప్రసాద్, డా.కడిమిళ్ళ వరప్రసాద్, డా.ఎస్ఆర్ఎస్. కొల్లూరి డా.కెటి పద్మజ, కొత్తగూడెం రాజేష్, డా.ఎంబిడి శ్యామల, పూర్వ శాసనసభ సభాధిపతి మండలి బుద్ధప్రసాద్, పూర్వ జానపద అకాడమీ అధ్యక్షుడు పొట్లూరి హరికృష్ణ, బాలల సంక్షేమ సమితి చైర్మెన్, నల్లాని రాజేశ్వర్ చేతులమీదుగా అందుకున్నారు. ఆంధ్ర పౌరసత్వ పరిషత్, చైతరంమ విదా ్యసంస్థల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాల(గైట్) ప్రాంగణం, ఈనెల 5,6,7వ తేదిలలో ఆంధ్ర పౌరసత్వపరిషత్, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశ్రీ రాజరాజనరేంద్రుడు పట్టాభిషేకం సహస్రబ్ది నిరాజనంగా జరిగిన 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు 2024లో వెంకట్ తెలుగుభాషా వైభవం శోభాయాత్రలో పాల్గొన్నారు. శ్రీనారాయణభట్టు వేదికపై కథాపఠనములో పాల్గొని అధ్యాత్మిక, సామాజిక, మానవీయ, మూల్యాలపై అసక్తికరకథలను వినిపించారు. మహాకవి సమ్మేళనములో పాల్గొని భారతీయ సంస్కృతి వైభవంపై పద్యాలను అలపించారు. కార్టూన్ల ప్రదర్శనలో ఆదికవి నన్నయ్య, రాజరాజనరే ంద్ర వేదికలపై పద్య, గద్య, కవితా సదస్సులలో ఆష్టావదాన భక్తి, వాగ్దేయ, కవితా, బాల, పత్రికా, గేయకథా, ఆకాశవాణి, అధునిక, చలనచిత్ర హాస్య, సాహిత్య, వైజ్ఞానిక సదస్సులలో పాల్గొని సందేశమిచ్చారు. సాంస్కృతి నృత్యప్రదర్శనలో, పూర్ణకుంభ, విశిష్ట సేవా పురష్కారాలు ప్రధానోత్సవాల్లో, ఆంధ్రమేవ జయతే సభల్లో, వివిధ పుస్తక ప్రదర్శనల్లో, చతుర్వేదోత్సవాల్లో, ఈశ్వరీయ అధ్యాత్మిక కార్యక్రమాల్లో వివిధ సాహితి, కళాకారుల కుటుంబాల వంశపారంపర్య సభల్లో ప్రతినిధిగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.గజల్ శ్రీనివాస్, పూర్వ ప్రభుత్వ విప్, చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైతన్యరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభల్లో పూర్వ భారతి ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, చలనచిత్ర హాస్యనటుడు తనికెళ్ళ భరణి, కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి అతిథులుగా పాల్గొనగా వెంకట్ అన్ని సమావేశాల్లో , సభల్లో ప్రతినిధిగా పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న తొట్ల తిరుపతి




రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని రాజాపూర్,పన్నూర్ లో జరిగినటువంటి శుభకార్యాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మంథని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్.ఈ క్రమంలో రాజాపూర్ గ్రామానికి చెందిన నూనేటి లక్ష్మి పోచమల్లు దంపతుల కమార్తె ప్రియాంక మహేష్ ల ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వదూవరులను ఆశిర్వదించారు.అదేవిధంగా పన్నూర్ గ్రామంలో జరిగిన దాసరి భరత్ తనయుడు కృషిక్ జన్మదిన వేడుకల్లో పాల్లొని చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట కాంగ్రేస్ మండల అద్యక్షుడు రొడ్డ బాపు.ఎంపీటీసి చిందం మషేష్,బీసిసెల్ అద్యక్షుడు బండారి సదానందం,ముస్త్యాల శ్రీనివాస్,కండె పోశం తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వివేక్ తనయుడు



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొమిర గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన నాగపూరి శ్రీనివాస్ గౌడ్ కు గత కొన్ని రోజుల క్రితం బ్రెయిన్ ఆపరేషన్ అయ్యి అలాగే పెరాలసిస్ తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అల్లం సతీష్, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి తనయుడు వంశీకృష్ణ కు తెలియజేయగా సోమవారం కొమిరె గ్రామంలో నాగపూరి శ్రీనివాస్ ఇంటికి తన ప్రతినిధులను పంపించి 5000 రూపాయలు మెడికల్ ఖర్చుల కోసం వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం సతీష్, కాంగ్రెస్ యువ నాయకులు సుబ్బు, పంజాల రాజు, స్వామి, సూత్రాల సునీల్, సతీష్, బొడ్డుపల్లి సిద్ధు, మణికంఠ, రాపర్తి సాగర్, నాగపూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ లో దరఖాస్తుల నమోదు వేగవంతం చేయాలి

### జడ్‌పి సీఈవో శ్రీనివాస్



ఓదెల, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్ లో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీల పథకాల కొరకు ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ నమోదు కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. సోమవారం ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో జడ్‌పి సీఈవో శ్రీనివాస్ పరిశీలించారు. ఆన్‌లైన్ లో దరఖాస్తుల నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో వాజీద్, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈ నెల 20 వరకు గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు గడువు పొడగింపు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:

2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడగించినట్లు వరంగల్, కరీంనగర్ ప్రాంతీయ సమన్వయ అధికారి డిఎస్.వెంకన్న, ఇందిరమ్మ కాలనీ గిరిజన సంక్షేమ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.శంకుతల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులని, ఫిబ్రవరి 11న రాత పరీక్ష నిర్వహించి, మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని, వివరాలకు 180042445678 టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలని, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

# విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులే కీలకం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం సమీకృత కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ టిపిటిఎఫ్ డైరి,క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతానికి కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులకు న్యాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.రాబోయే పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కాలెండర్ ఆవిష్కరణలో



టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు పాతూరి మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి, దుమాల రమానాథ్, రవీందర్, వాసుదేవరావు, మల్లారపు పురుషోత్తం,అంజయ్య, దేవేందర్, తిరుపతి, రాజేందర్, రామచంద్రం,భాస్కర్,శ్రీనివాస్,రాంబాబు, రహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయోధ్య పూజిత అక్షింతల ఊరేగింపు



మల్లాపూర్ - ప్రభాతవార్త :

అయోధ్య నుండి వచ్చిన పూజిత అక్షింతల ఊరేగింపు మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో సోమవారం ఘనంగా జరిగింది. ఇట్టిఊరేగింపులో మహిళలు మంగళహారతులతో, కోలాటాలతో ఆనందోత్సాహాల మధ్య నృత్యాలు చేస్తూ, భజనలు చేస్తూ అక్షింతల వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, రాజ్, వీరబత్తిని శ్రీనివాస్, దువ్వ నవీన్, కొట్టూరి రాము, వినిత్, ప్రేమ్, అక్షిత్, పాల్గొన్నారు.


# యామాపూర్‌లో ఘనంగా గోదాదేవి కళ్యాణం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని యామాపూర్ గ్రామంలో వెంకటేశ్వర ఆలయంలో సోమవారం గోదాదేవి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో కళ్యాణ వేడుకలను పురోహితులు మాధవచారి నిర్వహించిన ప్రత్యేక పూజలో సర్పంచ్ తలారీ మనీష ఆనంద్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. కాగా గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ లోవోల్టేజీ లేకుండా చూడాలి

సెస్ సేవాసదన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌తోపాటు లో వోల్టేజీ సమస్య లేకుండా చూడాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలో నూతనంగా నిర్మించిన సెస్ సేవా సదన్ కార్యాలయాన్ని జడ్పి చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, సెస్‌చైర్మన్‌తో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అవినీతికి తావు లేకుండా సెస్ పని చేయాలని అన్నారు. గతంలో జరిగిన చిన్న చిన్న పొరపాట్లపై ప్రక్షాళన జరపాలని తెలిపారు. జిల్లాలో లోవోల్టేజీ సమస్య లేకుండా చూడాలని అన్నారు. పాలక వర్గం సమావేశమై సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మీరాజం, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# సురక్షిత బాల్యం కోసం అందరూ కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





కరీంనగర్ ప్రభాతవార్త:

పిల్లలపై జరుగుతున్న హింసలను తగ్గిస్తూ వారికి సరైన అవగాహనను కల్పిస్తూ సురక్షిత బాల్యాన్ని అందించడానికి అందరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన స్నేహిత ఫస్ట్ వన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలపై జరుగుతున్న హింసను తగ్గించి వారికి అన్ని అంశాలపై అవగాహన కల్పించడానికి వివిధ శాఖల అధికారులతో మహిళా శిశు సంక్షేమ, విద్య, వైద్య, డిఆర్డిఏ, పంచాయతీ, పోలీస్ శాఖల వారిగా బృందాలను ఏర్పాటు చేసి 110 పాఠశాలలోని పిల్లల కొరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలని, పిల్లలందరూ ధైర్యంగా ముందుకు వచ్చి అన్ని విషయాలు చెప్పుకునే విధంగా స్నేహితులుగా ఉండాలన్నారు. వారి బాషలో అన్ని విషయాలపై అవగాహన కల్పించాలని, పిల్లలకు ఇబ్బంది ఉన్నప్పుడు ధైర్యంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్‌కు ఫోన్ చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. సేఫ్ టచ్, అన్ సేఫ్ టచ్, సురక్షితమైన ఇంటర్ నెట్ వినియోగం, సెల్ఫ్ ప్రొటెక్షన్, పిల్లలో డ్రగ్ నివారణ, విద్య యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, డిడబ్ల్యుఓ సరస్వతి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, మార్కెటింగ్ ధికారి పద్మావతి, ప్రోగ్రాం అధికారి డేవిడ్ రాజ్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, డిఆర్డిఓ శ్రీలత, డిసిపిఓ శాంత, సఖి అధికారి లక్ష్మి, 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, డిడబ్ల్యుఓ సిబ్బంది పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ -టెక్నో విద్యార్థి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడం ద్వారా ఖ్యాతి లభిస్తుందని, పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపకరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వీ.నరేందర్‌రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థి స్థాయికి హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ క్రీడా అయిన హాకీ పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి ప్రదర్శించాలని, వివిధ స్థాయిలలో నిర్వహించబడే వివిధ పోటీలలో విజయపరంపరను కొనసాగించి భవిష్యత్‌కు మంచి పునాది వేసుకోవాలని సూచించారు. హాకీలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. హాకీ ఆడే ప్రతి క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని ఘనవిజయాలను సాధించాలని ఆకాంక్షించారు. వారి పోరాట పటిమ, ఏకాగ్రత స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభను కనపరిచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో హైద్రాబాద్‌లోని జిమ్‌ఖాన స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర హాకీ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందినటువంటి ఎ.కృతిక్ పటేల్, 4వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడానికి కాకుండా త్వరలో రాజస్థాన్‌లో నిర్వహింపబడే జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా గొప్ప విషయమని, అత్యుత్తమ విజయాలను నమోదు చేసి క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహన



రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండలం బడితండా గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ ప్రజలతో సోమవారం ఎంపీడీఓ శంకర్, అధికారులు సమావేశం నిర్వహించి వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోత్ మాలీబాయి, ఉపసర్పంచ్ మలోత్ కోటిబాయి, నాయకులు గజన్‌లాల్, రాందాస్, అధికారులు, గ్రమస్తులు పాల్గొన్నారు.

# సహస్ర కళాశాల వార్షికోత్సవ సంబరాలు





సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సహస్ర కలేజి వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.సోమవారం కళాశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా పట్టణ సిఐ ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని అన్నారు. తల్లి దండ్రుల ఆశయాలను నేరవేర్చలని అన్నారు. అనంతరం విద్యార్థులు నృత్య ప్రదర్శన అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సిద్ధిరాల శ్రీనివాస్, డైరెక్టర్లు పవన్ కుమార్, నరేష్, కుమారస్వామి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్, రైతు నాయకులు ఐలాపురం భూమరెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు గుజ్జుల రమేష్‌లు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు పేద ప్రజలకు సంజీవని లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెట్టి లింగం, నాయకులు అల్లూరి మహేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ భూస రాజేశ్వర్, అలాల వెంకటరెడ్డి, షేక్ మహ్మద్, సురేందర్‌రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు గ్రామాల్లో ప్రజల జీవనోపాధికి కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారుల సహకారం అవసరం
- యాసంగి వరి దాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించాలి
- శ్వాసకోశ సమస్యలు వచ్చే కోనో కార్పస్ మొక్కలు పెంచవద్దు
- వేములవాడలో బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రాతిపదనలు పంపాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- జిల్లా అభివృద్ధిపై కలెక్టరేట్‌లో సమీక్ష





**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** ముంపు గ్రామాలలోని సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం అధిక ప్రాదాన్యత ఇస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ముంపు ప్రాంతాలలో ప్రజల జీవనోపాధికి కుటీర, ఇతర పరిశ్రమల ఏర్పాటుకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల అభివృద్ధిపై సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా అదికారులతో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్స రం కొత్త ఆలోచనలతో కొత్త ప్రభుత్వం కొలువుతీరిందన్నారు. ప్రజల అకాంక్షల మేరకు ప్రభుత్వం ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల అమలుకు మున్సిపల్ వార్డులు, పల్లెల్లో ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 8 కోట్ల మంది మహిళలు జిరో టికెట్‌తో ప్రయాణం చేశారని విప్ తెలిపారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని సిఎం ఇప్పటికే పలు మార్లు స్పష్టం చేశారని పెర్కొన్నారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారని, కలెక్టర్, డిపిఓ, మున్సిపల్ కమిషనర్‌లకు దన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల సహకారం ప్రజా బాగస్వామ్యంతో జిల్లా అభివృద్ధినీ మరింత ముందుకు తీసుకెళాతామని చెప్పారు. యాసంగి వరి దాన్యం కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించాలని రైతులు నష్టపోకుండ కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడలన్నారు. తాలుతో రైతులు దిగుబడితో పాటు విక్రయించిన సమయంలో కోతలతో ఆర్థికంగా నష్టపోతున్నారని పంట వితే సమయంలోనే నాణ్యమైన వరివంగడాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. పలితంగా తాలు సమస్యలు లేకుండ ఉంటాయని దీంతో రైతులకు నష్టం వాటిల్లదని ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రతి గ్రామంలో వరి ధాన్యం నిలువకు ఒక గోదాం ప్రతిపాదన తేవలన్నారు. ఎంతో ఖర్చును వెచ్చించి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్న దానిని ప్రజలు తాగేందుకు ఇష్టపడడం లేదన్నారు. గ్రామాల్లో కళజాతలు, వీడియో డాక్యుమెంటరీల సహాయంతో క్షేత్ర స్థాయిలో మిషన్ భగీరథ నీటిపై ఉన్న అపోహలు తొలగించాలన్నారు. జిల్లాలో మత్స్య మహిళా సహకార సొసైటీలు చాల తక్కువగా ఉన్నాయని పలితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను పొందలేకపోతున్నారని తెలిపారు. వచ్చే సంక్రాంతి నుంచి ఓ యజ్ఞంలా జిల్లాలో ముదిరాజ్‌లు, గంగపుత్రులలోని మహిళలను బాగస్వామ్యం చేసి ప్రతి గ్రామం నుంచి ఒక మత్స్య సహకార సొసైటీ ఉండేలా చూడాలని సంబందిత అధికారులకు సూచించారు. జిల్లాలోని రుంద్రంగి, వీర్నపల్లి , బండలింగంపల్లిలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి వీలుగా స్థలాలను గుర్తించాలన్నారు. శ్వాస కోశ సమస్యలు వచ్చే అవకాశం ఉన్న కోనో కార్పస్ మొక్కలను పెంచవద్దని విప్ తెలిపారు. ఇప్పటికే నాటిన మొక్కల స్థానంలో ప్రత్యామ్నయ మొక్కలను నాటే విషయంను పరిశీలించాలన్నారు. ప్యాకేజీ 9 పెండింగ్ పనులను సాద్యమైనంత త్వరగా పూర్తి చేసి ఆయకట్టుకు సాగునీరు అందించేలా చూడాలని సంబందిత అధికారులను ఆయన ఆదేశించారు. వీర్నపల్లి మండలంలో పోడు భూములకు పట్టాలిచ్చిన బోర్లు వేయకుండ అధికారులు అడ్డుకుంటున్నారని దానిపైన సంబందిత అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. సనుగుల వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి సరైన ప్రణాళిక రూపొందించాలన్నారు. వేములవాడ పట్టణంలోని మూలవాగు గుడి చెరువులో మురికి నీరు చేరుతుందని ఈ నీరును దారి మళ్లించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయలన్నారు. పట్టణంలోని బుగడ జంగాల కాలనీకి వరద నీరు వస్తుందని అలా రాకుండ అధికారులు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయలన్నారు. వేములవాడలో బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పూర్తి సహకారం అందించాలని ఆది శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్లు ఖిమ్యానాయక్, పూజారి గౌతమి, ఆర్‌డిఓలు ఆనంద్ కుమార్, మదుసూదన్, ప్రత్యేక ఉపకలెక్టర్ గంగయ్య, జడ్పీ సిఈఓ గౌతం రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయాలి

- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** గ్రీవెన్స్‌డేలో బాధితులకు సత్వర న్యాయం అందిచాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ బాధితుల సమస్యలపై 12 పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భూతగాదాలు,ఆస్థి తగాదాలును చట్ట ప్రకారం నడుచుకుంటు బాధితులకు న్యాయం అందించాలని అన్నారు. జిల్లాలో ని పోలీస్ స్టేషన్ కు అధికారులకు పోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులను నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలకు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చేస్తామని ఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఐపిఎస్ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పిని కలిసిన ట్రైని ఐపిఎస్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అరు నెలల శిక్షణ నిమిత్తం ఐపిఎస్ అధికారి రాహుల్ రెడ్డి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి అఖిల్ మహజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అరు నెలల ప్రాక్టికల్ శిక్షణ నిమిత్తం 2022 బ్యాచ్ చెందిన రాహుల్ రెడ్డి జిల్లాలో వివిధ భాగాలలో శిక్షణ పోందడం జరుతుందని అన్నారు .ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ అన్ని విభాగాలపై అవగాహన పెంపొందిచుకోవాలని అన్నారు. శిక్షణ కాలంలో చాల అంశాలను నేర్చుకోవాలని సూచించారు.

# స్వీయ రక్షణ కోసం సిసి కెమరాల ఏర్పాటు

- నేరాల నియంత్రణ, కేసుల చేధనలో సిసి కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ll సిసి కెమరాల ఏర్పాటు చేసినందుకు అభినందించిన జిల్లా ఎస్పీ





**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** స్వీయ రక్షణ కోసం సిసి కెమరాల ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కెసిఆర్ నగర్‌లో ఏర్పాటు చేసిన 11 సిసి కెమరాలను ప్రజలు, పోలీసుల అధికారులతో కలిసి ఎస్పీ సోమవారం ప్రారంభించారు. కెమరాలను ఏర్పాటు చేసినందుకు కాలనీవాసులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సిసి కెమరా 100 మంది పోలీసు వారితో సమానం అని, సిసి కెమరాల ఏర్పాటు వల్ల నేరాలను నియంత్రించవచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి గ్రామంలో విధిగా సిసి కెమరాలు ర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమరాల ఏర్పాటు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని, ఒక వేళ దొంగతనం జరిగిన సిసి కెమరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. నిఘా నేత్రాల నీడలో నేరాల నియంత్రణపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎళ్లవేళలా పని చేయడం జరుగుతుందని అన్నారు. సిసి కెమరాలు ఉంటే గ్రామాలలో, కాలనీలలో ప్రజలకు రక్షణగా, సెక్యూరిటీగా 24గంటలూ పని చేస్తాయని తెలిపారు. ఏదైనా నేరం జరిగినప్పుడు నిందితులను గుర్తించడానికి సిసి కెమరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. యువత అసాంఘి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అన్నారు. మహిళలకు, బాలికలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న డయల్ 100 లేదా షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉదయ్ రెడ్డి, సిఐ సదన్‌కుమార్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, కాలనీవాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి లేఖ వ్రాసిన ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** గడిచిన 30 రోజుల పాలనలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజల్లో వస్తున్న ఆశేష ఆదరణ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సోమవారం ఒక లేఖ వ్రాశారు. గత బిఆర్‌ఎస్ పాలనలో ఫైనాన్షియల్ ఇంజనీరింగ్, ప్రజలకు జవాబుదారి విధానం లేకపోవడం వల్ల భారీ అవినీతి జరిగిందని, రేవంత్ రెడ్డి బలమైన నాయకత్వంలో దానిని అధిగమించారని పేర్కొన్నారు. ముఖ్యమంగా శేషాద్రి నాయుడు ఐఎఎస్ సిఎం సెక్రటరీగా, అడిషనల్ డిజి ఇంటిజెన్‌గా శివధర్ రెడ్డి, అడిషనల్ జనరల్‌గా సుదర్శన్, డిజిపిగా రవి గుప్తను నియమించటం, అలాగే ముఖ్యంగా బలరాం నాయక్‌ను సింగరేణి సిఅండ్‌ఎండిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజా పాలన కార్యక్రమం రాష్ట్ర ప్రజలలో అత్యంత ఆదరణ పొందిందని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఖచ్చితంగా అమలు చేస్తుందని రాష్ట్ర ప్రజలు నమ్ముతున్నారని, ముఖ్యంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో అమలు చేయడం వల్ల ప్రజలలో తీవ్రమైన విశ్వాసాన్ని నెలకొల్పిందని, ఆరు గ్యారెంటీల అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్న తీరు రాష్ట్ర ప్రజలలో విశ్వాసాన్ని నెలకొల్పిందని పేర్కొన్నారు. అటు హైకమాండ్, ఇటు రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి అంటే కేవలం చరిష్మా గల నాయకుడే కాకుండా సమర్ధవంతమైన పరిపాలనను సాగించే నాయకుడిగా నమ్ముతున్నారని, ప్రజలు చంద్రబాబు నాయుడు, వైఎస్.రాజశేఖర్ రెడ్డి నాయకత్వ పటిమతో ఒక కొత్త తరం లీడర్ వచ్చాడని నమ్ముతున్నారని ఈ లేఖలో పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 స్థానాలు గెలుచుకోవడం ఖాయమని, దాని గురించి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పని చేయడానికి సిద్ధంగా ఉన్నారని లేఖలో తెలిపారు.



# విద్యార్థిని బర్త్‌డేకి కెటిఆర్ ఆశీర్వాదం

- వరి ధాన్యపు ఎడ్ల బండిని బహుమతిగా ఇచ్చిన మాజీ మంత్రి



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లికి చెందిన బిఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుగ్గిల్ల సంజీవ్ కూతురు గుగ్గిళ్ల హర్షిత పుట్టిన రోజు సందర్భంగా మాజీ మంత్రి కెటిఆర్ తెలంగాణ భవన్‌కు పిలిచి వరి ధాన్యపు ఎడ్ల బండిని బహుమతిగా ఇచ్చి, ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ బాగా చదువుకోవాలని కెటిఆర్ సూచించారు. అనంతరం కెటిఆర్‌కు సంజీవ్, కూతురు హర్షితలు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ గడ్డపై పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

### - బీఆర్ఎస్ కార్యకర్తలందరిని కాపాడుకుంటాం
### - మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్





**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ ఎంపీగా గెలిచిన బండి సంజయ్ ఐదేళ్ల కాలంలో కరీంనగర్ అభివృద్ధి కోసం ఐదు కొత్తలు కూడా కేంద్రం నుంచి తీసుకురాలేదని, రైల్వే ప్రాజెక్టులు, నవోదయ విద్యాలయాలు కూడా తీసుకురాలేదని కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. సోమవారం చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు యువతలో అలజడి, నిరాశ, నిస్పృహ ఉండేదన్నారు. తెలంగాణ రాక ముందు నీళ్లు, విద్యుత్ కోసం రైతులు ఇబ్బంది పడేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 7778 మెగావాట్లు ఉన్న విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 26వేలకు పెంచడం జరిగిందన్నారు. తెలంగాణ రాక ముందు ఎక్కడ చూసిన రక్తపాతాలు జరిగేవని, యువకులను నక్సలైట్ల పేరుతో కాల్చి చంపేవారని అన్నారు. సాగునీళ్ల లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారని చెప్పారు. తెలంగాణ వస్తే కరెంటు తీగలపై బట్టలు ఆరవేసుకోవాలని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారని, కానీ పదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ తెలంగాణలో 26వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మాణం చేశారని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక కాళేశ్వరం ద్వారా సాగునీళ్లు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణం చేసి వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. 16.1 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ వరకు సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు వారం రోజుల ముందుగానే రైతుబంధు కోసం రూ.7700కోట్ల నిధులను సమకూర్చి పెడితే ఇప్పటి వరకు రైతుబంధు ఇప్పటి వరకు ఇవ్వడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలందరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా ఆదుకుంటామని చెప్పారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమ నేత కేసీఆర్ ప్రజలకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఎంపీపీ స్వర్ణలత, పీఏసీఎస్ చైర్మన్ రాజనరసింగరావు, ఏఎంసీ చైర్మన్ నరేందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కృష్ణారావు, పూడూర్ ఏఎంసీ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఆర్బిఎస్ జిల్లా కోఆర్డినేటర్ అంజనికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్, నాయకులు నాగి శేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఐఎం ఛాంపియన్ షిప్ అల్ఫోర్స్ విద్యార్థినిల కైవసం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** గత శనివారం హైదరాబాద్‌లోని శివ శివాని ఇనిస్టుస్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వారు నిర్వహించిన స్టేట్‌లెవెల్ మేనేజ్‌మెంట్ మీట్ సమన్వయ్ 2024లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పిజీ కళాశాల విద్యార్థినులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతవారం 5వ, 6వ తారీఖులలో రెండురోజుల పాటు వివిధ అంశాలలో జరిగిన పోటీలలో అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అడ్వెంచర్స్, బిజినెస్ క్విజ్, ర్యాపిడ్ ఫైర్ తదితర అంశాలలో ప్రతిభ కనబరచారని, దీనితో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌తో పాటు క్యాష్ ప్రైజ్ గెలుచుకొన్నారని తెలిపారు. చదువుతో పాటుగా వివిధ అంశాలలో శిక్షణ, నైపుణ్యాలను మెరుగు దిద్దేలా తమ బోధన ఉంటుందని, మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌ల వలన విద్యార్థులలో నిర్వహణ సామర్థ్యాలు, నాయకత్వ లక్షణాలులలో పాటు సమన్వయం పెరుగుదలకు దోహదపడుతాయని తెలిపారు. ఈ వేడుకలలో హీలియం బెలూన్స్‌ని గాలిలో ఎగురవేసి కేక్ కట్ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్ రెడ్డి, మేనేజ్‌మెంట్ విభాగం అధ్యక్షులు జి.శ్రీనివాస్, యు.స్వప్న, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయంలో ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2022-23 వానాకాలం, యాసంగి సిఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు మొదలగు ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం రాష్ట్ర నీటి పారుద, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సచివాలయం నుంచి 2022-23 వానాకాలం, యాసంగి సిఎంఆర్ రైస్ డెలివరీ, ప్రజా పాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మాట్లాటడుతూ జిల్లాలో ప్రతి రోజూ నిర్దేశిత లక్ష్యం మేరకు భారత ఆహార సంస్థకు సిఎంఆర్ రైస్ సరఫరా చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, జనవరి 25 వరకు పెద్దపల్లి జిల్లా నుంచి పెండింగ్ ఉన్న కస్టం మిల్లింగ్ రైస్ సరఫరా పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎ.ప్రేమ్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

### కరీంనగర్‌లో నేడు మాజీ సీఎం

# శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన

### - బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం, వికసిత్ సంకల్ప భారత్ ముగింపు సమావేశంలో పాల్గొనడానికి మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ మంగళవారం కరీంనగర్‌కు రానున్నారని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు కరీంనగర్‌లోని వి పార్కులో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మండల అధ్యక్షులు, ఆ పై స్థాయి నాయకులతో జరిగే విస్తృత సమావేశంలో ఆయన పాల్గొంటారని తెలిపారు. అనంతరం మానకొండూరు మండలం కొండపలకలలో సాయంత్రం నాలుగు గంటలకు జరిగే వికసిత్ సంకల్ప్ భారత్ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్, మంగళవారం ఉదయం 10 గంటలకు వేములవాడ రూరల్‌లో జరిగే వికసిత్ సంకల్ప్ భారత్ ముగింపు కార్యక్రమలో పాల్గొంటారని తెలిపారు.

# వైన్ షాప్‌ను వేరేచోటికి తరలించాలి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్‌లో ఓ వ్యక్తి కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్ సమీపంలోనే నిరసన వ్యక్తం చేస్తూ ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. బాధితుడు అశోక్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి... కరీంనగర్‌లోని గాంధీ రోడ్‌లో తన వస్త్ర దుకాణం పక్కనే బ్రాందీ షాపుకు అనుమతి ఇచ్చారన్నారు. ఈ విషయంపై గతంలో పలు మార్లు గాంధీరోడ్డులో ఆందోళనలు చేపట్టిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపార పరంగా నిత్యం రద్దీగా ఉండే గాంధీ రోడ్‌లో వైన్ షాపు ఏర్పాటు చేయడం వల్ల స్థానికులతో పాటు కొనుగోలు దారులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మందుబాబుల రాకపోకలతో గాంధీరోడ్ అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని నివసిస్తున్న వారికి కూడా ఆటంకంగా మారిన వైన్ షాపును మార్చేవేయాలని పదే పదే కోరినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

### ఎల్ఐసీ హుస్నాబాద్ బ్రాంచీలో..

# స్వైపింగ్ మిషన్ ద్వారా రెన్యువల్ ప్రీమియం సేవలు

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** హుస్నాబాద్ ఎల్ఐసీ బ్రాంచీ ఆఫీస్‌లో ఇక నుండి రెన్యువల్ ప్రీమియం చెల్లించటానికి పాలసీదారులకు స్వైపింగ్ మిషన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు బ్రాంచీ మేనేజర్ కాకర్ల రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పాలసీదారులు తమ పాలసీలకు సంబంధించిన ప్రీమియంలు సకాలంలో చెల్లించటానికి, సర్వీస్ మరింత వేగవంతంగా అందించటానికి ఎల్ఐసీ ఈ స్వైపింగ్ మిషన్ ఆప్షన్ తీసుకువచ్చిందన్నారు. ఈ స్వైపింగ్ మిషన్ ద్వారా పాలసీదారులు వారి పాలసీలకు సంబంధించిన రెన్యువల్ ప్రీమియంలు మాత్రమే స్వీకరించి వెంటనే రశీదు అందజేస్తామన్నారు. పాలసీదారుల క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల ద్వార మాత్రమే ఈ సేవల్ని పాలసీదారులు ఉపయోగించుకోవాలని మేనేజర్ కోరుతున్నారు. సోమవారం రోజున ఈ స్వైపింగ్ సేవల్ని ట్రయల్ చేసి పాలసీదారులకు చూపించి రశీదులు అందజేశారు. స్వైపింగ్ వినియోగ షరతులు, నిబంధనలు మాత్రం వర్తిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ అధికారులు బి రవీందర్, ఎన్ నీలాబాయి, ఉద్యోగులు పెద్ది సదాశివరెడ్డి, వెంకట్రాజం, రాజేష్, గట్టయ్య, రమేష్, వివేక్, ప్రేమ్‌కుమార్, అన్వేష్, అవంతి, రాములు, డెవలప్‌మెంట్ ఆఫీసర్ కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే




చింతకుంట విజయరమణారావు

జూలపల్లి,ప్రభాతవార్త : కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 19 మంది లబ్ధిదారులకు 19,02,204 రూపాయల కళ్యాణలక్ష్మీ,చెక్కులను పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో బంగారు తల్లి పథకం తీసుకువచ్చింది. ప్రస్తుతం అది కళ్యాణ లక్ష్మీగా మారిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోలో కళ్యాణ లక్ష్మీతో పాటుగా తులం బంగారం ఇస్తామని,ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన వ్యక్తులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి,జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,వైస్ ఎంపీపీ మొగురం రమేష్,తహసీల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో వేణుగోపాలరావు, ఎంపీవో కిరణ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ధారబోయిన నర్సింగ్ యాదవ్,ఎంపీటీసీల ఫక్షరం మండల అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, దూళికట్ట పిఏసిఎస్ చైర్మన్ వుల్లూరి వేణుగోపాలరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఈర్ల స్వామి,ఈర్ల మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లి మండల సర్వసభ్య సమావేశం

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ నివేదికలో గతంలో జరిగిన వరి మొక్కజొన్న పంటలవి నష్టపరిహారం అందలేదని తేలుకుంట ఎంపిటిసి శ్రీనివాస్ అడిగారు. మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష ఇంకా ఎలాంటి డబ్బులు నష్టపరిహారం రాలేదని బదులిచ్చారు. ఆరోగ్యశాఖ ఏఎన్ఎం త్వరగా భర్తీ చేయాలని తేలుకుంట సర్పంచ్ సొల్లు పద్మ అడిగారు. వెంటనే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి కాలిని భర్తీ చేస్తామని డాక్టర్ సంపత్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే విజయరమణారావు రోడ్లు,కరెంటు పోల్లు,సరిగా లేవు వాటిని సరిచేయాలని సంబంధిత కరెంటు శాఖ అధికారులను వివరాలు అడిగారు. అలాగే నీటిపారుదల శాఖ ఆర్ఎల్, ఆర్ఫక్లర్,ఆర్నైన్,డి 83,డి 30 కుమ్మరికుంట నుండి వెంకట్రావుపల్లి గ్రామాలలో కింది స్థాయి వరకు అందడం లేదని వాటిని సక్రమంగా అందించే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సమీక్షపై పారిశుద్యం,దోమల నివారణ,లాంటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారిని హెచ్ఓ జ్యోతి నీ ఉద్యాన పంటలకు ఇంతవరకు పంట నష్టపరిహారం రాలేదని ఎమ్మెల్యే విజయరమణారావు అడిగారు. ఇదివరకు పంపించాను కానీ,రాలేదని జ్యోతి సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,ఎంపిడివో వేణుగోపాలరావు,తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపీవో కిరణ్, ఎంఈవో కవిత,ఎఈ అశోక్,ఎఒ ప్రత్యూష,డాక్టర్ సంపత్‌రెడ్డి,ఏపీవో సదానందం, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పక్కాగా ఉండాలి..

## హన్మకొండ జడ్పి సీఈవో వెంకటేశ్వర్లు



కమలాపూర్, ప్రభాత వార్త: ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పక్కాగా ఆన్‌లైన్ ప్రక్రియలో నమోదు చేయాలని హన్మకొండ జడ్పి సీఈవో వెంకటేశ్వర్లు సిబ్బందిని ఆదేశించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఎంపిడివో బాబు సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల డేటాను ఎంట్రీ చేస్తున్న ప్రక్రియను హన్మకొండ జడ్పి సీఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజాపాలన కార్యక్రమంలో కమలాపూర్ మండలంలో 21457 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తుల ఫారాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అణువంత అనుమానం ఉన్న నివృత్తి చేసుకోవాలి కానీ ఎట్టి పరిస్థితుల్లో ఎలాంటి తప్పులు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా డాటా ఎంట్రీ అనేది చాలా ఖచ్చితత్వంతో ఉండాలని, దరఖాస్తుదారుడు ఏది నమోదు చేసి ఉంటే అవే వివరాలు నమోదు చేయాలి తప్ప సొంత ఆలోచనలతో నింపవద్దని ఆదేశించారు. ఒకవేళ దరఖాస్తుదారుడు ఆధార్ నంబర్ తప్పుగా నమోదు చేసి ఉంటే దరఖాస్తు ఫారంతో జతపరిచిన ఆధార్ జిరాక్స్ ప్రతిని పరిశీలించి సరైనా ఆధార్ నెంబర్ నమోదు చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం సమయానికి 7296 దరఖాస్తు ఫారాల డేటా ఎంట్రీ చేసినట్లు ఎంపిడివో బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు, ఎంపివో విమల, ఏపివో రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం

జూలపల్లి,ప్రభాతవార్త : ఎమ్మెల్యేకు వినతి పత్రం,ఈ మేరకు సోమవారం రోజున జూలపల్లి మండలంలో ఉన్న పలు సమస్యలపై జూలపల్లి ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొప్పుల మహేష్ ఎమ్మెల్యే విజయరమణారావు కు వినతి పత్రాన్ని అందించి పలు సమస్యల గురించి తెలిపారు. జూలపల్లి మండలంలో వ్యవసాయ ఆధారిత మండలం కావున చివరి దశకు ఎస్సారెస్పీ నీరు అందే విధంగా చూడాలని,జూలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని,ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా 24 గంటల వైద్య సదుపాయం అందించే విధంగా ఉండాలని,పోటీ పరీక్షల అభ్యర్థులకు గ్రంథాలయం సరిగ్గా లేక అద్దె భవనాలలో కొనసాగుతుందని,సొంత భవనాన్ని ఏర్పాటు చేయాలని,అలాగే పెద్దపల్లి నుండి చొప్పదండికి వెళ్లే బస్సును మరొకటి ఏర్పాటు చేసి మండల ప్రజల కష్టాలను తీర్చాలని మహేష్ కోరారు.






# అయోధ్య శ్రీరాముడి అక్షింతలు వితరణ..

కమలాపూర్, ప్రభాత వార్త: శ్రీ అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ అయోధ్య శ్రీరాముల అక్షింతలు ఇంటింటికి వితరణ కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో అయోధ్య శ్రీరాముల పూజిత అక్షింతలను గ్రామంలోని శ్రీ రామకృష్ణ పరమహంస మందిరంలో శ్రీరామ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామకృష్ణ పరమహంస మందిరం నుండి గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ శ్రీరాముల వారు అక్షింతలను వితరణ చేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతించి అక్షింతలు భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు ఆదిరెడ్డి, రమేష్, సదానందం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ




కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త : కాల్వశ్రీరాంపూర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో త్వరలోనే పసుపు,కుంకుమ కార్యక్రమం ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందజేస్తామన్నారు. మండలంలోని 32 మంది లబ్ధిదారులకు 32 లక్షల 3 వేల 712 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మొదటిసారిగా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు తహసీల్దార్ జాహెద్‌పాషా,సిబ్బంది పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ కార్యాలయం భవనం శిథిలావస్థకు చేరుకుందని నూతన భవనం మంజూరు చేయాలని తహసీల్దార్ జాహెద్‌పాషా ఎమ్మెల్యేను కోరగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే నూతన తహసీల్దార్ భవనాన్ని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆడపిల్లల పెళ్లికి లక్ష రూపాయల సహాయంతో పాటు పసుపు,కుంకుమల కార్యక్రమం కింద తులం బంగారం త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో అమలు చేస్తారని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు దశలవారీగా అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, తహసీల్దార్ జహీద్‌పాషా,డిప్యూటీ తహసీల్దార్ ధీరజ్‌కుమార్,నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు



జూలపల్లి,ప్రభాతవార్త : జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట గ్రామంలోని గొల్లపల్లిలో సోమవారం రోజున అయోధ్య రాముని అక్షింతలను భక్తులు పల్లకిలో తీసుకెళ్తూ ఘనంగా శోభాయాత్ర చేస్తూ ఇంటింటికి అయోధ్య రాముని అక్షింతలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమ్మనవేణి మధుకర్,ఆవుల హరీష్,నందనవేని సంపత్,కత్తెర్ల అనిల్,ఆవుల అజయ్,పొలం అభిషేక్,తమ్మనవేణి అంజి,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొండపల్కలలకు మధ్యప్రదేశ్ మాజీ సీఎం రాక

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో మంగళవారం నిర్వహించే వికసిత్‌భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ రానున్నట్లు కొండపల్కల ఎంపీటీసీ గుర్రాల వెంకట్‌రెడ్డి, గంగిపల్లి ఎంపీటీసీ,కేంద్ర సెన్సార్ బోర్డ్ మెంబర్ రంగు భాస్కరాచారి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన జిపి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**
సుల్తానాబాద్‌మండలంలోని కాట్నపల్లి గ్రామంలోనూతనంగా నిర్మించిన ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ 20లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని పెద్దపల్లి శాసన సభ్యుడు చింతకుంట విజయ రమణా రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవనం గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, ఎంపిపి బాలాజీ రావు, గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండల సమావేశానికి అధికారులు హాజరు కావాలి

ఎమ్మెల్యే విజయ రమణా రావు




**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**
మండల సర్వసభ్య సమావేశానికి మండలానికి చెందిన అన్ని శాఖలకు చెందిన అధికారులు వచ్చే మండల సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఎంపిడిఓను ఆదేశించారు. సోమవారం జరిగిన మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సమస్యలున్నాయని, తాను స్వయంగా చూశానని, సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని అన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు గ్రామాల సమస్యలపై అడిగినప్పుడు అధికారులు జవాబుదారీతనంగా పని చేసే సమాధానాలు ఇచ్చి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలు అంశాలపై అధికారులను నిలదీశారు. అనంతరం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే విజయ రమణా రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలాజీ రావు, జడ్పిటిసి మినుపాల స్వరూపారాణి, ఎంపిడిఓ, తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య అక్షింతలు సంపూర్ణ వితరణకు కృషి చేస్తాం

శ్రీ అయోధ్య రామ మందిర్ తీర్థ క్షేత్ర ట్రస్ట్

**వేములవాడ, ప్రభాతవార్త.**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కొనయిపల్లిలో రామమందిర అక్షింతలు అందలేదని నిరసన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన శ్రీ రామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ సభ్యులు కొనయిపల్లి గ్రామంలో సోమవారం రోజు అక్షింతల వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర కార్యం చేపట్టే సమయంలో కొన్ని ఆటంకాలు కలుగుతుంటాయి తప్ప ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని, ఈ పవిత్ర కార్యంలో ప్రతి ఒక్కరూ పాల్గొనకపోవాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్క గడపకు రాముల పూజిత అక్షింతలు చేరాలని నిర్ణయం తీసుకున్నామని, కొన్ని కొన్ని చోట్ల ఆటంకాలు కలిగినప్పటికీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్, విహెచ్‌పి నాయకులు పాల్గొన్నారు.



## కమర్షియల్ సర్వీసుల తనిఖీ



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని 8వేల కమర్షియల్ సర్వీసులను తనిఖీ చేయడంలో భాగంగా సోమవారం జిల్లాలో వివిధ హోటల్లో పని చేస్తున్న ఇంజనీరింగ్, అకౌంట్స్, ఓఅండ్ఎం ఉద్యోగులు ప్రతిపాప్‌ను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులు తమ నెలవారి విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి, విద్యుత్ సంస్థకు సహకరించాలని, విద్యుత్ వినియోగ దారులకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించి, మెరుగైన సేవలు అందిస్తామని, విద్యుత్ బిల్లులను ఆన్‌లైన్ పద్ధతులైన పేటిఎం, బిల్‌డెస్క్, గూగుల్ పే, ఫోన్‌పే, అమేజాన్ పే, టి వాలెట్ ద్వారా మీ ఇంటి వద్ద నుంచైనా చెల్లించవచ్చని టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఎస్ బొంకూరి సుదర్శనం ఈ సందర్భంగా తెలిపారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**



తంగళ్ళపల్లి మండలటం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కోడి బాబు (35) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండలంలోని అంకుసాపూర్ గ్రామానికి చెందిన కోడి బాబు అనే వ్యక్తికి గత తొమ్మిది రోజుల క్రితం గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా కోడి బాబు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాల పాలైన బాబును చికిత్స కోసం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. బ్రెయిన్‌లో రక్తం గడ్డ కట్టినట్లుగా వైద్యులు తెలిపారు. చికిత్స కోసం 12లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో వారు చాలా వరకు అప్పులు చేసి ఆరు లక్షల వరకు ఖర్చు చేశారు. చికిత్స పొందుతూ దురదృష్ట వశాత్తు సోమవారం బాబు మరణించాడు. మృతునికి భార్య మమత (30), ఇద్దరు కూతుర్లు లక్ష్మీ ప్రసన్న (9), మనస్విని (7)లు ఉన్నారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పోటీలకు బయలు దేరి వెళ్లిన సిఇఆర్ క్లబ్ సభ్యులు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
ఈ నెల 10న నాలుగు రోజుల పాటు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని ఎస్ఇసిఎల్ కంపెనీ ఆధ్వర్యంలో బిట్‌గావ్‌లో కోల్ ఇండియా లాన్ టెన్నిస్ పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీలకు సింగరేణికి చెందిన 8 మంది టీం సభ్యులు సోమవారం బయలు దేరి వెళ్లారు. ఇందులో 7గురు సభ్యులు యైటింక్లయిన్‌కాలనీలోని సిఇఆర్ క్లబ్‌కు చెందిన సభ్యులు కావడం విశేషం. పోటీల్లో కోల్ ఇండియాకు చెందిన 8 జట్లు పోటీ పడుతున్నాయి. మొదటి టీం ఛాంపియన్ షిప్ పోటీలు జరుగుతున్నాయి. సింగరేణి జట్టుకు మెనేజర్‌గా మందమర్రి ఏరియాకు చెందిన సీనియర్ పర్సన్ అధికారి కార్తీక్, కోచ్‌గా ఆర్జీ 1 స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్ వ్యవహరిస్తున్నారు. టీం సభ్యులుగా కె.చంద్రశేఖర్ రెడ్డి, మేరుగు శేకర్,బి ఎక్కం రవి, అదూత వెంకటేశ్వర్లు, సంజీవ్ యాదవ్, శ్రీమన్నారాయణ, శశిధర్ రెడ్డి, వై.తిరుమల ఉన్నారు. మూడు సంవత్సరాల క్రితం సింగరేణి జట్టు టీం ఛాంపియన్ షిప్ సాధించి. కోల్ ఇండియా పోటీలకు వెళ్తున్న జట్టు సభ్యులను ఆర్జీ 2 సీనియర్ పిఒ వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ అభినందనలు తెలిపి, పంపారు.

# పెద్దపల్లి వార్త



## వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి

ఎస్ఐ విజయేందర్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**
వాహనదారులు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని సుల్తానాబాద్ ఎస్ఐ విజయేందర్ అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీని చేపట్టారు. ఏ వాహనమైనా అయినప్పటికీ తప్పకుండా నెంబర్ ప్లేట్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ తదితర పత్రాలు ఉండాలని, లేకపోతే చట్టరీత్యా చర్యలు తీసుకొని, కేసు నమోదుచేయబడుతుందని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు రాంగ్ రూట్‌లో నడపవద్దని, రద్దీగా ఉండే ప్రాంతాల్లో వాహనాలను నిలువద్దని అన్నారు. వాహనాలను నెమ్మదిగా నడుపుతూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని సూచించారు. తనిఖీల్లో ఎస్ఐ కళాధర్, ఎఎస్ఐ నజీర్, పిసిలు తిరుపతి నాయక్ తదితరులున్నారు.

## దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్‌కు సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్రకార్యదర్శి మంతెన లింగయ్యలు వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించకపోవడం వల్ల దళితు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మంజూరైన 30లక్షల రూపాయల డిఎంఎఫ్‌టి నిధులతో వెంటనే అంబేద్కర్ భవన నిర్మాణానికి చేపట్టాలని కోరారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త :** తంగళ్ళపల్లి మండలం చింతలపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్‌వి నాయకులు బీమల ప్రశాంత్ వివాహం ఇటీవల జరుగగా, నూతన దంపతులను టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు వారి స్వగృహంలో కలిసి ఆశీర్వదించారు. టెస్కాబ్ చైర్మన్ వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజబీంకార్ రాజన్న ఉన్నారు.



చొప్పదండి వార్త



# ఘనంగా మహాపడిపూజ మహోత్సవంలో పాల్గొన్న మాజీ



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ 9వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం రాత్రి హైద్రాబాద్ శ్రీ వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో మహాపడిపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహాపడిపూజ మహోత్సవంలో భాగంగా 18 మంది దంపతుల అయ్యప్ప స్వామికి వెంకటేశ్వర శర్మ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వామికి ఫల పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మహాపడిపూజ మహోత్సవానికి హజరైన కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినిపల్లి వినోద్‌కుమార్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ చొప్పదండిలోని వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి తన వంతుగా విరాళం అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. వెంకటేశ్వర స్వామి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడిపూజ మహోత్సవంలో వెంకటేశ్వరస్వామి చేసిన మంత్రాచరణలతో భక్తులు పులకరించిపోయారు. అయ్యప్పస్వామి దీక్ష గొప్పతనం గురించి ఆయన వివరించిన సూక్తులతో భక్తులు మంత్రముగ్ధులయ్యారు. వెంకటేశ్వర మణికంఠ ఆలయ కమిటీ నూతనంగా నిర్వహించే అన్నదాన ట్రస్టు ఏర్పాటు కొరకు వెంకటేశ్వర శర్మ భక్తులను ప్రోత్సహించి 18 లక్షలకుపైగా విరాళాలు వచ్చేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ బొడిగె వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప ఆలయ వార్షికోత్సవ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన అయ్యప్ప స్వాములకు దాతలకు భక్తులకు మహిళా సేవా సమితి సభ్యులకు భజనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, మాజీ వైస్ చైర్మెన్ కొత్త గంగారెడ్డి, అర్చకులు చరణ్, ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవాధ్యక్షులు గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, కమిటి సభ్యులు బొడిగె వెంకన్న, సింహచలం హరికృష్ణ, మునిగాల సుధాకర్ గౌడ్, నలుమాచు రామకృష్ణ, కత్తి రమేష్, ఉసికె రాజశేఖర్ రెడ్డి, దండె సత్యానందం, పోరండ్ల భాస్కర్, పోతురాజు, మేడిమల్లేశం, మామిడాల నిరంజన్, ఎన్నం మునిందర్, పూసాల భూమేష్, పిట్టల సత్యం, పిట్టల మల్లేశం, సాయిచందు, సురేష్, వెల్మవిజయేందర్ రెడ్డి, కృష్ణ, కనకం సాగర్, ఉలుగొత్తుల రవి, మధుకర్, కొత్తూరు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మిడ్ డే మీల్స్‌కి బియ్యం అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యాపకులు కలిసి స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకంకు సోమవారం మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ సాయం అందించారు. కళాశాలలో విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం అయ్యేంత వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టగా ఈ మేరకు శేఖర్ తన వంతు సాయంగా ఒక క్వింటాల్ బియ్యంతో పాటు పప్పు, నూనెలను అందజేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సంపాదించే విద్యార్థికి 25వేల పారితోషికం



అందిస్తానని కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శివరామకృష్ణతో పాటు లెక్చరర్లు, స్థానిక యువకులు సంకుర్తి సునీల్, రాకేష్, చారి, ఉంగరాల చందు, అలంకార్ అనిల్ పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదానికి కారణమైన వ్యక్తి అరెస్ట్



**చందుర్తి, ప్రభాతవార్త.**
వ్యవసాయ పొలాల వద్ద విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి వ్యక్తికి గాయాలు కావడానికి కారణం అయిన వ్యక్తిని సోమవారం చందుర్తి పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను చందుర్తి పోలీస్ స్టేషన్‌లో సిఐ కిరణ్ కుమార్ వెల్లడించారు. సిఐ కిరణ కుమార్ మాట్లాడుతూ చందుర్తి మండలం రామన్నపేట గ్రామానికి చెందిన బెద్రవు నరసింహా రెడ్డి, అతని భార్య వర్షిణి ఇద్దరు వారి పొలంలో డిసెంబర్ 25వ తేదీన వరి నాట్లు వేయగా, వరి సరిపోక అదే గ్రామానికి చెందిన పక్క పొలం అయిన తిప్పని రాజయ్యను అడుగగా, నరసింహా రెడ్డి, వర్షిణి ఇద్దరు రాజయ్య పొలం వద్దకు వెళ్లగా రాజయ్యం పొలం చుట్టూ ఏర్పాటు చేసుకున్న విద్యుత్ తీగలు నర్సింహ రెడ్డి కాలుకు తగిలి గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న నరసింహా రెడ్డి భార్య వర్షిణి పక్కనే ఉన్న చింతల దేవయ్యకు పరుగెత్తి వెళ్లి చెప్పగా, వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను నిలిపివేసి, నర్సింహ రెడ్డిని ఆసుపత్రికి తరలించారు. నరసింహా రెడ్డి చందుర్తి పోలీస్ స్టేషన్‌లోఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి రాజయ్యను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. వ్యవసాయ పొలాల వద్ద, అటవీ జంతువులకోసం విద్యుత్ తీగలు అమర్చి ప్రజల ప్రాణాలకు, వన్య ప్రాణుల ప్రాణాలకు ఆటంకంకు కారణమవుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇటీవల కాలంలో కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామం, రుద్రంగి మండలం మానాల గ్రామ శివారులో కొంత మంది వన్యప్రాణుల కోసం ఏర్పర్చిన కరెంట్ తీగలకు ఇద్దరు వ్యక్తులు మరణించారని అన్నారు. దీనికి సంబంధించి వీరిపై కేసు నమోదు చేసి, పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపించడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రజలు, వేటగాళ్ళు గాని వన్య ప్రాణుల కోసం కరెంట్ తీగలు ఏర్పాటు చేయడం, వన్యప్రాణుల ప్రాణాలు తీయడం కూడా చట్ట రిత్యా నేరమని, ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడినా చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ రాజేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు అందుకున్న మారం కుమార్

**వేములవాడ, ప్రభాతవార్త.**
వేములవాడ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మారం కుమార్‌ను బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డుకు ఎంపిక చేశారు. సిరిసిల్లలోని పద్మ నాయక కళ్యాణ మండపంలో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మారం కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైనప్పటి నుంచి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని అన్నారు. చేస్తున్న సేవలను గుర్తించి బెస్ట్ అవార్డు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# మృతి చెందిన కుటుంబానికి బియ్యం అందజేత



**చొప్పదండి ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామంలో బండారి సంపత్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు మల్లన్నపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు యాభై కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే మల్లన్నపల్లి గ్రామానికి చెందిన దుర్గం సాగర్ కీ.శే. భక్తు నారాయణ జ్ఞాపకార్థం 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి రాజు, గోల్లె సంపత్, బండారి వినోద్, గోల్లె సంపత్ కుమార్, తాళ్లపల్లి మహేష్, దుర్గం జనార్దన్, బండారి నవీన్, బండారి ఆంజనేయులు, భక్తు లక్ష్మయ్య, బండారి విగ్నేష్, బండారి క్రిష్ణ, బండారి ఆంజనేయులు, దుర్గం నవీన్, బండారి తరుణ్, దుర్గం దినాకర్, బండారి రవి, దుర్గం చరణ్‌తేజ్, బండారి రాజేష్, అనిల్, బండారి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో అక్షర విద్యార్థుల ప్రతిభ



**రామడుగు ప్రభాతవార్త:**
హన్మకొండ పరకాలలో ఆదివారం నిర్వహించిన 32వ అంతర్ రాష్ట్రీయ డిఫెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలలో గోపాల్‌రావుపేట అక్షర హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఐదు గోల్డ్ మెడల్స్ ఐదు సిల్వర్ మెడల్స్ రెండు బ్రౌన్ మెడల్స్ సాధించారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎస్సై నేరెళ్ల రమేష్‌గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మెరుపుల మునిందర్, కరాటే కోచ్ సుంకె రాజు, పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# ఊరికెళ్లే సమయంలో పోలీసుల సూచనలు పాటించాలి

## – ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని గ్రామాల్లో గల ప్రజలు ఊరికెళ్లే సమయంలో పోలీసుల సూచనలు పాటించాలని ముత్తారం ఎస్ఐ ఎ.మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. పండక్కి తమ ఊర్లకు వెళ్లే సమయంలో సాధ్యమైనంత వరకు ఇళ్లు ఖాళీ చేసి వెళ్లకుండా, ఇంటి వద్ద ఎవరోఒకరు ఉండేలా చూసుకోవాలని, ఒక వేళ ఇంటి వద్ద ఎవరినీ ఉంచే పరిస్థితి లేకపోతే పక్క ఇంటి వారినైనా తమ ఇంటి వైపు ఒక కన్ను వేసి ఉంచమని చెప్పాలని, ఊరికి వెళ్లే ముందు ఇంటిలో ఎక్కువ మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు ఉంచకుండా జాగ్రత్త వహించాలని, వీలైతే బ్యాంక్ లాకర్‌లో నగదును, బంగారంను దాచుకొని వెళ్లాలని, బ్యాంక్ లాకర్ లేని వారు నమ్మకం ఉన్న బంధువులు లేదా స్నేహితుల వద్ద ఉంచి వెళ్లాలని,




పండుగల వేళ బస్ స్టేషన్లు కిక్కిరిసి ఉండటం సహజమని, బస్సు ఎక్కే సమయంలో దొంగలు పక్కనే తీసుకుంటూ వెళ్లి మీ పాకెట్‌లో మనీ, మొబైల్ ఫోన్స్ కొట్టివేయడం జరుగుతుందని, మెడలో నుంచి బంగారు గొలుసులు తెంపుకొని పారిపోవడం చేస్తుంటారని, బస్సు ఎక్కే సమయంలో మిమ్మల్ని తోసుకుంటూ వెళ్లే వరిపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు సూచనలను తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 31వ క్రీడల వార్షికోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2లోని స్థానిక సిఇఆర్ క్లబ్‌లో 31వ క్రీడా వార్షికోత్స వం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. డివైపిఎం అండ్ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి ఎన్.వేణుగోపాల్ 2023-24 వార్షిక క్రీడల వివరాలను తెలియజేశారు. పవర్ లిఫ్టింగ్‌లో కె.ఆనంద రావు, వెయిట్ లిఫ్టింగ్లఓ కోమల్ రెడ్డి పతకాలు సాధించగా, ఈ సందర్భంగా జిఎం క్రీడాకారులను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచ్‌సెక్రటరీ జిగురు




రవీందర్, అఫిషియేటింగ్ ఎస్‌ఓటూజిఎం బచ్చ రవీందర్, డిజిఎం పర్స నల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డివైపిఎం అండ్ వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, డివైపిఎం వంశీధర్, క్రీడాకారులు తదితరులున్నారు.

# బండపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, బండపల్లి గ్రామంలో కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌న్యాత విజయ జార్జ్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశానుసారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పోషకాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. అలాగే వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, ఐకెపి ఎపిఎం రజిత, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు న్యాత పద్మ, బుర్ర రేణుక, గసిగంటి రేణుక, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలున్నారు.

# మైన్ యాక్సిడెంట్ బెనిఫిట్ ఇప్పించేందుకు ఒప్పించిన ఎఐటియుసి

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాసిపేట 2వ ఇంక్లయిన్ మైనింగ్ సర్దార్ రమేష్ గత కొద్ది రోజుల క్రితం మైన్ యాక్సిడెంట్ అయి చికిత్స నిమత్తం రామగుండం ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందుతూ దురదృష్ట వశాత్తు ఆసుమరణించగా, కుటుంబానికి మైన్ యాక్సిడెంట్ బెనిఫిట్ ఇప్పించేందుకు వాసి రెడ్డి సీతారామయ్య డైరెక్టర్‌తో మాట్లాడి ఒప్పించారు. కార్యక్రమంలో డివై ప్రధాన కార్యదరి ్శ వైవి.రావు, మడ్డి ఎల్లయ్య గౌడ్, ఆర్జీ 1 ఉపాధ్యక్షులు మహేష్, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, అసిస్టెంట్ సెక్రటరీ రంగు శ్రీను, ఓసిపి 5 ఎఐటియుసి నాయకులు ఎడవెల్లి రాజిరెడ్డి, కార్మికులున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన నాగుల మల్యాల రాజమౌళి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ అవార్డు 2024 సంవత్సరానికి గాను కాలనీకి చెందిన నాగుల మల్యాల రాజమౌళి ఎంపికైనట్లు జాతీయ అవార్డు కమిటీ వారు ప్రకటించారు. ఈ మేరకు అవార్డు సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఫిబ్రవరి 11న ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో నిర్వహించే బహుజన రైటర్స్ 7వ సౌత్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డు ఆయనకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు లెటర్ అందజేసిన వారిలో బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం.గౌతం, రాష్ట్ర కో ఆర్డినేటర్లు హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ మెంబర్ బాడె వెంకటేశం తదితరులున్నారు.

# బాల బాలికల రక్షణ, పరిరక్షణ చట్టంపై అవగాహన

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం నామపూర్ తండాలో బాల బాలికల రక్షణ, పరిరక్షణ చట్టంపై ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి సోమవారం అవగాహన కల్పించారు. ఈ చట్టం జనవరి 15, 2016 నుంచి అమలులోకి వచ్చిందని, గతంలో ఉన్న చట్టంలో లోపాలను సరిదిద్ది ఈ కొత్త చట్టాన్ని అమలులోకి తెచ్చారని తెలిపారు. కొత్త చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే 15 ఏళ్ల లోపు పిల్లలకు ప్రత్యేకమైన నిబంధనలు, 16 నుంచి 18 ఏళ్ల లోపు ఉన్న వారికి ప్రత్యేక నిబంధనలు ర్తిస్తాయని, నేర తీవ్రను, దానికి పాల్పడిన పిల్లల మనస్తత్వాన్ని పరిశీలించిన తరువాత ఆయా కేసులను పిల్లల కోర్సుకు బదిలీ చేసే అవకాశాన్ని జువెనైల్ జస్టిస్ బోర్డుకు కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓఐసి శ్రీనివాస్, ఓఆర్‌డబ్ల్యూ గౌతమీ పాల్గొన్నారు.



# ఎంపిఎల్ కంపెనీ విస్తరణ పనులు ఆపివేయాలని వినతీ పత్రం

చిట్యాల, జనవరి 08,ప్రభాతవార్త:

మండలంలోని వెలిమినేడు గ్రామం సర్వే నెంబర్ 295,299,300లో గల 32 ఎకరాల విస్తీర్ణంలో ఎంపిఎల్ స్పాంజ్ ఐరన్ కంపెనీ విస్తరణలో భాగంగా ఈనెల 19న ప్రజాభిప్రాయ సేకరణను ప్రకటించారని, ఇట్టి విస్తీర్ణ పనులను నిలిపి వేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్ దశరథకు వినతి పత్రం అందజేశారు. కంపెనీ ఉత్పత్తి ప్రస్తుతం ఉన్న 60000 టిపిఎ నుండి లక్ష ఇరవై ఆరు వేల టిపిఎ వరకు 412కోట్లతో ప్రాజెక్టు పెట్టడం వల్ల వెలిమినేడు గ్రామంతో పాటు చుట్టుప్రక్కల 10 గ్రామాల ప్రజలు దుమ్ము దూళి, వాయు కాలుష్యం, జల కాలుష్యం జరుగుతుందని వినతిపత్రం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైకాని నాగరాజ్ యాదవ్, నల్లగంటి నరసింహరెడ్డి, దుర్గం లింగస్వామి, వడ్డేపల్లి చింటూ బైకానీ స్వామి ఏర్పుల శ్రీశైలం, పెంబల మల్లేష్, పెద్దాపురం శ్రీశైలం, దేశబోయిన వెంకటేష్, ఏర్పుల వంశీ,దోటి అంజయ్యలు ఉన్నారు.



# సీఎస్‌సీ కామన్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

హాలియా, ప్రభాతవార్త. జనవరి 8:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తపల్లి నందు సీఎస్‌సీ కామన్ సర్వీస్ సెంటర్‌ను సంఘం ప్రెసిడెంట్ అర్.మధుసూదన్‌రెడ్డి సోమ వారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కామన్ సర్వీస్ 20 సెంటర్ల ద్వారా 300 రకాల సేవలను ప్రజలకు అందు బాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. వీటిలో అధార్, ఫాన్, రైల్వే బుకింగ్, బ్యాంకింగ్, భీమా, హెల్త్ తదితర సర్వీసులను ఇవ్వనున్నట్లు పేర్కొ న్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు అర్.చినబిక్షం, సత్యనారాయణ, నాగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ముత్తమ్మ, వెంకటయ్య, ధనలక్షిన, నర్సిరెడ్డి, బ్యాంక్ మేనేజర్ అలివేలు, కార్యదర్శి అర్.సత్యం , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ కాలమానిని ఆవిష్కరణ

చిట్యాల రూరల్, జనవరి 08,ప్రభాతవార్త:

తెలంగాణ ముదిరాజ్ మహాసభ చిట్యాల మండల అధ్యక్షుడు బుంగపట్ల తిమ్మయ్య ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి గుడిసె యాదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 ఆంగ్ల నూతన సంవత్సర కాలమానిని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పరబోయిన స్వామి ముదిరాజ్, నక్క రాంబానేశ్, పందిరి శ్రీనివాస్, సాదుల నర్స య్య, జిల్లా అధ్యక్షుడు కనుకు వెంకట నారాయణ, జిల్లా కార్యదర్శి నూతి వెంకటేశం, గుండెబోయిన దశరథ, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు, సంఘం నాయకులు కోగూరు సత్యం, నూతి రామలింగం, నీలం లింగస్వామి, వెలుగు శ్రీను, ఉప్పర బోయిన స్వామి, బోయ నర్సింహ, బైరగోని భిక్షం, గుండెబోయిన మహేష్, మోర సత్తయ్య, అన్నెబోయిన వెంకటేశం, మామిళ్ళ వెంక టయ్య, ఆకుల వెంకన్న, మామిళ్ళ



# ఆలయ సమస్యను పరిష్కరించండి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ, పూజారుల మధ్య నెలకొన్న వివాదాన్ని వెంటనే పరిష్కరించాలని ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ పాలక వర్గ కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ కమిషనర్‌చంద్రశేఖర్‌కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. భక్తుల కోరికలు తీర్చే శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో హుండీ ఆదాయంలోపూజారులకు, ఆలయ కమిటీకి మధ్య వివాదం నడుస్తుందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

# గుండెపోటుతో సౌదిలో చందుర్తి వాసి మృతి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన కైర నాగయ్య (50) అనే వ్యక్తి సౌదీలో గుండెపోటుతో సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల కథనం ప్రకారం నాగయ్య ఉపాధి నిమిత్తం పది సంవత్సరాల క్రితం సౌదీ దేశం వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో విధులు నిర్వహిస్తున్నాడు. నాగయ్యకు గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స గత కొద్ది రోజుల క్రితం జరిగింది. ఇటీవల మళ్లీ గుండెకు సంబంధించిన వ్యాధి రావడంతో 15 రోజుల నుంచి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడి భార్య గంగ గత 20 సంవత్సరాల క్రితమే మృతి చెందింది. మృతుడికి ముగ్గురు కుమారులున్నారు. మృతుడి శవాన్ని స్వగ్రామానికి తరలించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు జనవరి 20 వరకు పొడగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయాల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు గడువు ఈ నెల 20 వరకు పొడగించడం జరిగిందని జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సమన్వయ అధికారి ఎం. మంజుల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసి పాఠశాలలో 5వ తరగతిలో గురుకుల ప్రవేశాల కోసం 2023-24 సంవత్సరంలో నాల్గవ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 20 వరకు ఆన్‌లైన్‌లో వంద రూపాయల రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల ఫిబ్రవరి 11న జరుగుతుందని, ఇతర వివరాలకు వెబ్‌సైట్‌ను సంద్రించాలని ఆమె పేర్కొన్నారు.

# ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాసిపేట 2వ ఇంక్లయిన్ మైనింగ్ సర్దార్ రమేష్ కొద్ది రోజుల క్రితం మైన్ యాక్సిడెంట్ అయ్యి చికిత్స నిమిత్తం రామగుండం ఏరియా ఆసుపత్రిలో అడ్మిట్ అయి చికిత్స పొందుతూ దురదృష్ట వశాత్తు మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అక్కడికి సోమవారం చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకొని, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు ఎం.రవికుమార్ ఉన్నారు.

## మొక్కు తీర్చుకునేందుకు వేములవాడకు పాదయాత్రగా వెళ్లిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విజయం సాధిస్తే పాదయాత్రగా వేములవాడకు వచ్చి రాజన్నను దర్శనం చేసుకుంటానని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య గతంలో మొక్కుకున్నారు. అనుకున్న విధంగా మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 5వ సారి భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా మొక్కు తీర్చుకునేందుకు మద్దెల రాజయ్య పూనుకున్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్‌లోని తన ఇంటి నుంచి సోమవారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్యతోపాటు వేములవాడకు పాదయాత్రగా బయలు దేరారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీతోపాటు కాంగ్రెస్ నాయకులు పాదయాత్రగా వెళ్తున్న మద్దెల రాజయ్యకు పూలమాలలు, కాంగ్రెస్ జెండా అందించి పాదయాత్రను ప్రారంభింపజేశారు. కాగా వేములవాడకు చేరుకున్న అనంతరం ఆయన స్వామివారికి తలనీలాలు సమర్పించి,మొక్కులు చెల్లించుకోనున్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి, గోస్కుల రమేష్ తదితరులున్నారు.

## సీత, రాముడు, లక్ష్మణ ఆంజనేయ వేశధారణతో.... గ్రామంలో గడప గడపకు శ్రీరాముల వారి అక్షింతలు అందజేత

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో శ్రీరాముల వారి అక్షింతలు ఇంటింటికి అందజేస్తున్నారు. ఇందులో భాగంగా సుందరగిరి గ్రామంలో సోమవారం రోజున చిన్నారులతో సీత, రాముడు, లక్ష్మణ, ఆంజనేయుడి వేశధారణలు వేయించి గడప గడపకు తిరుగుతూ శ్రీరాముల వారి అక్షింతలు పంచారు. స్థానిక హనుమాన్ దేవాలయం నుండి పురవీధులలో ఊరేగింపుగా వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు శోభాయాత్రగా వచ్చి మొట్ట మొదటి కరపత్రం, దేవాలయ ఫోటో స్వామి వారికి సమర్పించిన తదుపరి గ్రామంలోని గడప గడపకు తిరుగుతూ రామనామ సంకీర్తనలు చేస్తూ అక్షింతలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, శ్రీరామ జన్మభూమి సేవా తీర్థ ట్రస్ట్ మండల సంయోజక్ శ్రీరామోజు రాజ్‌కుమార్, జీల రాజు, గ్రామ పెద్దలు చీకోటి రమణయ్య, చిట్టంపల్లి కనుకయ్య, పెసరి రాధాకృష్ణ, కంది రమేష్, శ్రీమూర్తి సమ్మయ్య పెసరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిఎంకు అధికారుల సంఘం వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్‌కు సిఎంఓఏ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ప్రతిపాదించిన అధికారులకు నూతన క్వార్టర్స్ నిర్మాణం ఆర్‌సిఓఎ క్లబ్, జిమ్‌లో ఏసి సౌకర్యం, శారదానగర్ కాలనీలో యోగా సెంటర్ నిర్మాణం, అన్ని ఏరియాలలో ఆర్‌ఓ ప్లాంట్స్, అలాగే అధికారులకు, వారి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రత్యేక సమయం, ప్రత్యేక మందుల కౌంటర్ ఏర్పాటు చేయాలని, పవర్ హౌస్ కాలనీలో సిసి రోడ్స్, శారదానగర్ కాలనీలో క్వార్టర్స్ రిపేర్, డాక్టర్స్ కాలనీలో తగినన్ని కార్ల షెడ్స్ తదితర అంశాల గురించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏ అధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మధుకర్, ట్రెజరర్ శ్రావణ్ కుమార్, బాలసుబ్రహ్మణ్యం, సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పాయింట్ల వద్దకు మధ్యాహ్న భోజనం బియ్యం సరఫరా చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



స్కూల్ పాయింట్ల వద్దకు నేరుగా మధ్యాహ్న భోజన బియ్యం సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి పాఠశాలకు బియ్యం సరఫరాపై సంబంధిత అధికారులు, స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టుల ద్వారా సరఫరా అయ్యేమధ్యాహ్న భోజన బియ్యం నేరుగా స్కూల్ పాయింట్ల వద్దకే రవాణా చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. బియ్యం తూకం నాణ్యత విషయంలో ఎటువంటి ఫిర్యాదుల వచ్చిన సంబంధిత ఎంఎల్‌ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఈవో మాధవి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, జిల్లా మెనేజర్ పౌరసరఫరాల సంస్థ శ్రీకాంత్ రెడ్డి, ఎంఎల్‌ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జిలు, స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐటియుసి నాయకుల పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఓసిపి 5లో ఫీమేల్ మజ్దూర్‌గా కొనసాగుతున్న నర్మద రోడ్డు యాక్సిడెంట్‌లో గాయపి, ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యారు. ఇంటి వద్ద రెస్ట్ తీసుకుంటుండగా, ఎఐటియుసి నాయకులు సోమవారం ఆమెను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో నాయకులు మహేష్, ప్రభుదాస్, ఎడవెల్లి రాజిరెడ్డి తదితరులున్నారు.

# గాంధీచౌక్‌లో డ్రైనేజీని శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది

## ' వార్తకు ' స్పందన

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని గాంధీచౌక్‌లోని డ్రైనేజీలో చెత్తాచెదారం పేరుకపోయి మురుగునీరు నిల్వ ఉండటంతో దర్గంధం వెదజల్లుతుందని 'వార్త' పత్రికలో వార్తాకథనం వచ్చిన వెంటనే ఉన్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి స్పందించి మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీని శుభ్రం చేయించారు. సోమవారం 'వార్త' పత్రిలో గాంధీవిగ్రహాం పక్కన ఉన్న డ్రైనేజీని శుభ్రపర్చుటానికి వీలులేకుండా దానిపైన సిమెంటు బిల్లలు వేసి స్లాబ్ మాదిరిగా చేయటంతో డ్రైనేజీ నీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. దీనితో ఈ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతుందని వచ్చిన కథనానికి వెంటనే స్పందించి కమీషనర్ డ్రైనేజీని శుభ్రం చేయించారు. కాగా డ్రైనేజీపైన ఉన్న స్లాబ్‌బండల తోనే చెత్తాచెదారం



ప్రతిరోజు పేరుకపోతుందని బండల కింద కూడ శుభ్రం చేయాలని ఈ ప్రాంత వాసులు కమీషనర్‌ను కోరుతున్నారు.

# రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల అర్జీదారులు,

**డబుల్ ఇండ్ల పంపిణీ అవకతవకలపై..**

**రెవెన్యూ కార్యాలయం ముట్టడి**

**తహసీల్దార్ చాంబర్‌లో అర్జీదారుల బైఠాయింపు**

**పంపిణీ జరిగిన డబుల్ ఇండ్లపై రీ సర్వే చేయాలని డిమాండ్**

**ఆరు గంటల పాటు కొనసాగిన ఆందోళన**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో జరిగిన అవకతవకలపై సమగ్ర సర్వే నిర్వహించి అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీదారులు సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించారు. తహసీల్దార్ చాంబర్‌లో మహిళలు బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనర్హులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని అర్జీదారులు తహసీల్దార్ తీరుపై మండిపడ్డారు. మంత్రి కెటిఆర్ పంపిణీ చేసిన మరుసటి రోజు నుండి డబుల్ బెడ్‌రూం ఇండ్లు అనర్హులకు కేటాయించారని ఆందోళనలు నిర్వహిస్తున్న ఎందుకు స్పందించడంలేదని పలువురు అర్జీదారులు తహసీల్దార్‌ను నిలదీశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో తనకేమి సంబంధం లేదు అంతా తహసీల్దార్‌కే తెలుసని సర్పంచ్ చెబుతున్నారని అర్హులకు మీరే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, భూములు ఉన్నవారికి ఇండ్లు కేటాయించారని అధికారులు తమ వెంబడి వస్తే అనర్హులు ఎవ్వరో నిరూపిస్తామని పలువురు అర్జీదారులు తహసీల్దార్ ఎదుట వాపోయారు. ఇండ్ల కేటాయింపులో పెద్ద ఎత్తున డబ్బులు తీసుకుని అనర్హులకు ఇండ్లు



కేటాయించారని ఆరోపించారు. ఇల్లు ఇపిస్తానని చెప్పి ఒక వ్యక్తి తన వద్ద లక్ష రూపాయలు తీసుకున్నారని మహిళ తహసీల్దార్ సమక్షంలో బహటంగా ఆరోపించారు. బీసీ కాలనీలో పంపిణీ చేసిన ఇండ్లు పోను, పంపిణీ చేయాల్సిన 38 ఇండ్లు నాల్గు రోజుల్లో అర్హులకు కేటాయిస్తామని తహసీల్దార్ వివరించగా పంపిణీ చేసిన మొత్తం డబుల్ బెడ్‌రూం ఇండ్లపై రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి వెళ్లేది లేదని తహసీల్దార్ చాంబర్‌లో అర్జీదారులు భీష్మించి బైఠాయించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. దాదాపు ఆరు గంటల పాటు ఆందోళన కొనసాగించారు. రీ సర్వేపై ఉన్నతాధికారులు హామి ఇచ్చే వరకు అందోళన విరమించేది లేదని అర్జీదారులు తేల్చిచేప్పారు. మండల కేంద్రంలో నెలకొన్న సమస్య తీవ్రతను తహసీల్దార్ ఫోన్ ద్వారా ఆర్డీవో దృష్టికి తీసుకేళ్లారు కార్యక్రమంలో బీఎల్‌టీయు జిల్లా అధ్యక్షులు ముద్రకోళ్ల అంజనేయులుతో పాటు పలువురు అర్జీదారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీపై సమగ్ర విచారణ జరుపాలి

## ప్రభుత్వ విప్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్లపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల అవకతవకలపై ముందుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేయగా, అదే వినతిపత్రాన్ని డబుల్ ఇండ్లపై విచారణ కోరుతూ ప్రభుత్వ విప్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు హమీద్ తెలిపారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు అందించాలనే లక్ష్యం స్థానిక ప్రజాప్రతినిధుల పైరవీలు, ప్రభుత్వ ఉద్యోగుల పక్షపాత దోరణి మూలంగా నిజమైన నిరాశ్రయులకు అన్యాయం జరిగిందని వినతిపత్రంలో వివరించారు. ఎన్నికల ముందు ఏలాంటి విచారణ జరుపకుండా హడవిడిగా అనర్హులకు డబుల్ బెడ్‌రూంలు కేటాయించారని, కేటాయించిన అనర్హులకు తొలగించి పంపకానికి మిగిలిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి విచారణ జరిపి అర్హులకు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో జరిగిన అవినీతి అక్రమాలపై



ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపి నిజమైన అర్హులకు న్యాయం చేయాల్సిందిగా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ విచారణకు అదేశించనున్నట్లు పేర్కొన్నట్లు హమీద్ ఈ సందర్భంగా తెలిపారు.

# కోవిడ్‌పై ఆరోగ్య జాగ్రత్తలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఆరోగ్య అధికారి డాక్టర్ కె.పద్మ ఓసిపి 3 కృషి భవన్ ఉద్యోగులకు కోవిడ్‌పై ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. కోవిడ్ రాకుండా ముందుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం, సాధారణ వ్యాయామం, పని ప్రదేశంలో పని చేసేటప్పుడు శానిటైజర్ తీసుకెళ్లాలని, ఏవైనా లక్షణాలు ఉంటే పరీక్షకు వెళ్లాలని, కోవిడ్ వచ్చినట్లయితే టూత్ బ్రష్‌ను ఉపయోగించవద్దని, కోవిడ్ సమయంలో ఉప్పు నీరు, అవిరితో సరైన మౌఐత్ వాష్ అవసరమని, మాస్క్ ఉపయోగించడం ద్వారా మిమ్మల్ని కోవిడ్ నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఏవైనా ఇబ్బందులువ వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్, సురేందర్, సంక్షేమాధికారి షిఫ్ట్ ఇన్‌ఛార్జి రాజన్న, ఓసిపి 3 ఉద్యోగులున్నారు

మంథని వార్త

# గాజులపల్లి గ్రామానికి చేరిన అయోధ్య అక్షింతలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



అయోధ్య శ్రీరామాలయం నుండి మంథనికి చేరుకున్న అక్షింతలను సోమవారం మండలంలోని గాజుపల్లికి చేరుకున్నాయి. గ్రామ సర్పంచ్ కారెంగుల సుదాకర్ ఆధ్వర్యంలో మంథని నుండి అక్షింతలు గాజులపల్లి గ్రామానికి తీసుకవచ్చారు. అనంతరం గ్రామంలలో ఇంటింటికి రామమందిరం అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని - ప్రబాతవార్త




అంతరాష్ట్ర కరాటే పోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విధ్యార్థులు ప్రతిభ కనభర్చారు. . ఆదివారం హన్మకొండ జిల్లా పంకాల లోని మయూరి గార్డెన్‌లో నిర్వహించిన అంతరాష్ట్ర కరాటే పోటీల్లో జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు కుమతి విభాగంలో అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు, ,వెండి, కాంస్య పథకాలను సాధించారు. పథకాలుసాధించిన వారిలో ఎండి తైబా,కొండ అశ్విన్‌బాబు, బండారి మణికంఠ, కే. వర్షిత్, బి. అనిశ్వర్, బి. అక్షయ్ కీర్తన్, అట్టెం రాఘవ, అట్టెం రక్షిత్రానాలు పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను జపాన్ షిటోరియా కరాటే రాష్ట్ర అధ్యక్షుడు కాయ్ రెఫరి కమీషన్ చైర్మన్ పి.పాపయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, శిక్షకులు కావేటి సమ్మయ్య, రాజిరెడ్డి,ఆర్గనైజర్ మాడ సంపత్, మెట్టు హసిని వారిని అభినందించారు.

# ఇంటింటా అయోధ్య పూజిత అక్షింతల వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి పూజిత అక్షింతలను సోమవారం గంభీరావుపేట మండలంలోని ముస్తాఫనగర్, గ్రామంలో ఇంటింటా పంపిణీ చేశారు. అక్షింతల ప్రత్యేక పూజల అనంతరం భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తరలివెళ్లి అక్షింతలను వితరణగా ఇంటింటా అందచేశారు. మహిళలు మంగళహారతులతో అక్షింతలను స్వీకరించారు. గ్రామాల్లో అక్షింతల పంపిణీ కార్యక్రమంలో జై శ్రీరాం భక్తులు దోమకొండ కృష్ణకాంత్ యాదవ్,శివంది దేవేందర్, గౌరినేని ప్రసాద్‌రావు, నారాయణరావు, ప్రశాంతరావు, కొక్కు దేవేందర్, బండ రమేష్, అజయ్, వినిత్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించే దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని, ప్రణాళిక బద్ధంగా ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన, ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజల నుంచి అర్జిలను స్వీకరించారు. ప్రతిశాఖకు సంబంధించిన అధికారులు ప్రజావాణి కార్యక్రమం కోసం ప్రత్యేక రిజిస్టర్లు నిర్వహించాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తు వివరాలను సదరు రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ఒక దరఖాస్తు ప్రజల నుంచి రెండోసారి రాకుండా సదరు దరఖాస్తు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అందించే దరఖాస్తులో వారి సమస్యలకు పరిష్కారం చూపడమే అధికారుల ప్రాధాన్యత కావాలని, ప్రజలతో నేరుగా సంప్రదించే సమయంలో అధికారులు మర్యాదగా



ప్రవర్తించాలని, ఒకే సమస్యపై ప్రజలు పలుమార్లు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరిగే ఆవశ్యకత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు పలు సమస్యలపై కలెక్టర్‌కు అర్జిలను అందించారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర రావు, తహశీల్దార్ కుమారస్వామి, సంబంధిత వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కారం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గౌతమి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులను సత్వర పరిష్కరం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ గౌతమి అదికారులకు అదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 12 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు గౌతమి, ఖీమ్యానాయక్‌లు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజవాణి కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులకు స్పందించి ప్రజల సమస్యలను సత్వర పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియాజేస్తూ లిఖిత పూర్వకంగా వివరణ అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంద్ కుమార్, మధుసూదన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి



- ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర
- జాతరను విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర కొరకు పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జిల్లాలో 16 చోట్ల సమ్మక్క సారలమ్మ జాతర జరుగనుందని, అందులో రేకుర్తి, కేశవపట్నం, హుజురాబాద్‌లలో పెద్ద ఎత్తున జాతర జరుగుతుందని పేర్కొన్నారు. జాతర కొరకు చేపట్టాల్సిన పనులపై ప్రణాళికలను రూపొందించుకొని ముందస్తుగానే పనులను ప్రారంభించాలని తెలిపారు. జాతరకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మంచినీరు, టాయిలెట్,



సానిటేషన్ మొదలగు అన్ని ఏర్పాట్లను చేపట్టాలని, క్యూలైన్ కొరకు బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, జాతర సమయంలో కెనాల్‌లో స్నానాల కొరకు నీటిని విడుదల చేయాలని, గజ ఈతగాళ్లను నియమించాలని, జాతర మొదలుకొని ముగిసేవరకు అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, 108 వాహనాలు, మందులు, డాక్టర్లతో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులందరూ వారి శాఖ పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లను చేసి జాతరను విజయవంతం చేయడంలో సమన్వయంతో సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్, జిల్లా ఎక్సైజ్ అబ్కారి శాఖ అధికారి శ్రీనివాసరావు, మిషన్ భగీరథ సిఈ అమరేందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ రామ్‌కుమార్, అగ్నిమాపకశాఖ అధికారి వెంకన్న, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, ఎండోమెంట్ శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, పాలకసభ్యులు పాల్గొన్నారు.

# గురుకులాల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి

- విద్యార్థులకు వేడి నీటి సౌకర్యాన్ని కల్పించాలి
- కలెక్టర్‌ను కోరిన పెరెంట్స్ కమిటి

**చొప్పదండి ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాలలో పెండింగ్‌బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పెరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి సానది వెంకటేష్, కోశాధికారి బూత్కురి శంకర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరెట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వారు కలెక్టర్ పమేల సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాలల్లో గత ఆగస్టు నెల నుండి కొడిగుడ్లు కిరాణం సామాను, కూరగాయలు, పండ్లు మాంసము, శానిటేషన్, స్లిపింగ్ తదితర బిల్లులన్ని పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. దీంతో టెండర్ వేసిన నిర్వాహకులు ఇప్పటికే కొన్ని గురుకులాలలో వారు అందించే సరుకులను నిలుపుదల చేశారని అన్నారు. ఈ బారము ప్రిన్సిపాల్ ల మీద పడుతుందని కూరగాయల సప్లై ఇప్పటికే కొన్ని గురుకులాలల్లో నిలిచిపోవడంతో కళాశాలల ప్రిన్సిపాల్‌ను తెప్పిస్తున్నారని అన్నారు. నిరుపేద దళిత విద్యార్థులు ఈ గురుకులాలలో విద్యను అభ్యసిస్తున్నారని సంబందిత టెండర్ల నిర్వాహకులు సరుకులు నిలుపుదల చేస్తే విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని అన్నారు. అలాగే చలికాలం తీవ్ర స్థాయి చలి ఉంటుందని విద్యార్థులు చల్లటి నీటిలో స్నానం చేయాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. చల్లటి నీళ్ళతో స్నానం చేయడం



వల్ల విద్యార్థులకు జలుబు జ్వరాలు లాంటివి వస్తున్నాయని కలెక్టర్‌కు వివరించారు. అధికారులు ప్రభుత్వం స్పందించి గురుకులాలలకు పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించి విద్యా ర్థులకు వాటర్ హీటర్ ద్వారాగాని, సోలార్ ద్వారా గాని, వేడి నీటిని అందించేందుకు చర్యలు చెపట్టాలని కోరారు. పేరెంట్స్ కమిటి సభ్యులు పాల్గోన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి 184 ఫిర్యాదులు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 184 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 184 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 184 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ ఆర్డిఓ కార్యాలయానికి 19, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 138 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె.మహేష్, కలెక్టరేట్ ఎస్ఓ సుధాకర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపుర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364